కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 19 నవంబర్ 2025 16 పేజీలు






2లో

# మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం..**
**వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంచలన వ్యాఖ్యలు**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త : అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారనీ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారనీ, వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారనీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# నిరు పేదల సొంతింటి కల సహకారం

**పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్**

2లో

పెగడపల్లి, ప్రభాతవార్త: నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ల్యాగల మర్రి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద కుందేల లక్ష్మి దంపతులకు మంజూరైన ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుని మృతి

**వైద్యుడి నిర్లక్ష్యమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**



2లో

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఆసుపత్రిలో జరిగిన వైద్యంలో వైద్యుడి నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆందోళనకు చేపట్టారు.



**విజయవాడలో 27 మందిని.. మరో 30 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

## ఆపరేషన్ హిడ్మా "సక్సెస్"







# ఎన్‌కౌంటర్

**సరిహద్దులు దాటుతున్నారా.? షెల్టర్ కోసం వచ్చారా..**

2లో

**ఫలించిన కేంద్ర హోంశాఖ లక్ష్యం.. ఆంధ్ర మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్**
**అగ్రనేత "హిడ్మా మృతి".. భార్య రాజేతో పాటు మరో నలుగురు**
**హిడ్మాపై కోటి రూపాయల రివార్డు రాజేపై 50 లక్షలు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యాగా మారిన మావోయిస్టు అగ్రనేత కేంద్రకమిటీ సభ్యుడు పిఎల్‌జి । బెటాలియన్ కమాండర్ మాడివి హిడ్మా ఆలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ లోని మారేడు మిల్లి టైగర్ జోన్ అటవీప్రాంతంలో మంగళవారం మావోయి స్టులకు గ్రేంహడ్స్ బలగాలకు మద్య జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందాడు. ఈ ఎన్ కౌంటర్‌లో ఆయన భార్య మడకం రాజే (సబ్ జోనల్ కమిటీ ) సభ్యురాలు, లక్మల్ ఆలియాస్ చైతు మల్లు (మల్లలు) కమ్లు (కమ్లేష్) మృతిచెందారు. మారేడు మిల్లి అటవీ ప్రాంతంలోని నల్లూరి జలపాతం సమీపంలో మావోయిస్టు ఉన్నా రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టు తారసపడటంతో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు ఆయన భార్య రాజేతో పాటు మరో నలుగురు మృతి చెందారు. హిడ్మాపై కోటి రూపాయల రివార్డు ఉండగా ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉంది.

# మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం..

### వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**వేములవాడ టౌన్, ప్రభాతవార్త :** అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారనీ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారనీ,వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారనీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి,వారి మాటలు నమ్మి మోసపోవద్దనీ, మంచి ఆలోచనలతో సమాజంలోకి వచ్చి, ప్రజలకు సేవ చేయలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని వచ్చే మార్చినాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. మంగళవారం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి సి ఎస్ ఆర్ నిధులతో కొనుగోలు చేసిన కోటిన్నర విలువైన వైద్య పరికరాలను అందించారుఈ సందర్భంగా మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ పై స్పందిస్తూ....తుపాకీ ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదు. తుపాకీ పట్టుకుని అమాయకులైన దళిత, గిరిజనులను పోలీసులను చంపారనీ,జాతీయ జెండా ఎగరేయొద్దని నక్సలైట్లు బీజేపీ నేతలను ఎంతోమందిని కాల్చి చంపారనీ అన్నారు.మావోయిజాన్ని అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఇప్పటికైనా మావోయిస్టులు లొంగిపోయి ప్రజా స్రవంతిలో కలవాలని కోరారు. వచ్చే మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల అంతం తధ్యమని అన్నారు. మావోయిస్టులలో తుపాకీ వీడి జనంలోకి వచ్చే వారికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందనీ,బుల్లెట్ ను నమ్ముకుంటే ప్రాణాలు తీసుకోవడం మినహా మీరు సాధించేదేమీ లేదనీ, బ్యాలెట్ ను నమ్ముకుంటే అధికారంలోకి రాగలమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

# ఆపరేషన్ హిడ్మా "సక్సెస్ "

### ఫలించిన కేంద్ర హోంశాఖ లక్ష్యం

### ఆంద్ర మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్

### అగ్రనేత "హిడ్మా మృతి".. భార్య రాజేతో పాటు మరో నలుగురు

### హిడ్మాపై కోటి రూపాయల రివార్డు రాజేపై 50 లక్షలు

### మరో 30మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### విజయవాడలో 27 మందిని

### సరిహద్దులు దాటుతున్నారా.? షెల్టర్ కోసం వచ్చారా..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** మూడు రాష్ట్రాల పోలీసు బలగాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యాగా మారిన మావోయిస్టు అగ్రనేత కేంద్రకమిటీ సభ్యుడు పిఎల్‌జి 1 బెటాలియన్ కమాండర్ మాడివి హిడ్మా ఆలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ లోని మారేడు మిల్లి టైగర్ జోన్ అటవీప్రాంతంలో మంగళవారం మావోయి స్టులకు గ్రేంహడ్స్ బలగాలకు మద్య జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందాడు. ఈ ఎన్ కౌంటర్‌లో ఆయన భార్య మడకం రాజే (సబ్ జోనల్ కమిటీ ) సభ్యురాలు, లక్మల్ ఆలియాస్ చైతు మల్లు (మల్లలు) కమ్లు (కమ్లేష్) మృతిచెందారు. మారేడు మిల్లి అటవీ ప్రాంతంలోని నల్లూరి జలపాతం సమీపంలో మావోయిస్టు ఉన్నా రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టు తారసపడటంతో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మాతో పాటు ఆయన భార్య రాజేతో పాటు మరో నలుగురు మృతి చెందారు. హిడ్మాపై కోటి రూపాయల



రివార్డు ఉండగా ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉంది.ఉద్యయ వ్యూహకచ్ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పువ్వర్తి ( పువ్వారు ) గ్రామంలో 1981 జన్మించాడు.10 తరగతి వరకు చదివిన హిడ్మా గ్రామంలోని వచ్చి మావోయిస్టులు ఆలపించే విప్లవ గీతాల పట్ల ఆకర్షితుడై 16 ఏళ్ల చిరుప్రాయంలోనే ఉద్యమ బాట పట్టాడు.పిఎల్ జిఏ సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించిన సుక్మా బీజాపూర్ దంతెవాడ జిల్లాలలో పనిచేసి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు అయ్యాడు. ఉద్యమంలోనే ఉన్న అగ్రనేత మల్లోజులు ఆశన్న బస్వరాజ్ వంటి అగ్రేనేతల వద్ద హిందీ ఇంగ్లీష్ బాషలతోపాటు మందుపాతర తయారీ రాకెట్ లాంఛర్ల వినియోగం వంటి వాటిపై శిక్షణ తీసుకున్నాడు.అంతే కాకుండా శత్రువులను టార్గెట్ చేసి పని సునాయాసంగా అమలుపర్చడంలో దిట్టగా పేరుగడించాడు. మావో ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న పిఎల్ జిఏ బలగాలకు మిలటరీ ఛీప్ గామారి యుద్ధతంత్రంలో ఆరితేరాడు.అందుకే అతిపిన్న వయస్సులోనే కేంద్రకమిటి సభ్యుడు అయ్యాడు.హిడ్మా నేతృత్వం వహించిన 26 ఎన్ కౌంటర్లలో అన్నిటిలో అధిపత్యం చెలాయించాడు.2010లో దంతెవాడ జిల్లాలో 76 మంది సిఆర్పీఎఫ్ బలగాలకు చంపిన ఘనటలో 2013లో జిరామ్ లోయలో సల్వాజుడుం నేత సిజి కాంగ్రెస్ అగ్రనాయకుడు మహేంద్ర కర్మ కేంద్రమంత్రి సుక్లా వంటి అగ్రనేతలు ప్రయాణిస్తున్న వాహనంపై దాడిలో 2021లో సుక్మా బీజాపూర్ జిల్లాల సరిహద్దులో 22 మంది భద్రతా బలగాలను మట్టుబెట్టిన ఘటనలో ప్రధాన సూత్రదారిగా ఉన్నాడు.ఇన్ని ఘటనల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న హిడ్మా ఆ సమయంలో పోలీసులకు సవాల్ విసిరాడు.నేను దక్షణ బస్తర్ ప్రాంతంలోనే ఉంటా అవసరమైతే ఎదుర్కోండి అని సవాల్ విసిరాడు.దీంతో హిడ్మా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మోస్టు వాంటెడ్ నేతగా మారాడు.హిడ్మా లక్షంగా కూబింగ్‌హిడ్మాను పట్టుకోవడమా లేదా అంతం చెయ్యడమా అనే లక్షంతో గత రెండేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషిచేస్తున్నాయి.దట్టమైన దండకారణ్యంలో ధర్మల్ ఇమేజింగ్ సిస్టం ద్వారా హిడ్మా కదలికలపై నిఘా పెట్టారు.స్వగ్రామం పువ్వర్తితోపాటు గర్రిగుట్టలు మరో 125 గ్రామాలపై కన్నేసి సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.హిడ్మాను పట్టుకోవడం కోసం డ్రోన్లు శాటిలైట్ సిస్టం ( ధర్మల్ ఇమేజింగ్ సిస్టం) వంటి వాటిని వాడారు అంటే అర్థం చేసుకోవాలి.ధర్మల్ ఇమేజింగ్ సిస్టం ( కెమెరా ) దేశ సరిహద్దులో వినియోగిస్తారని తెలిసింది. శత్రువులు ఎక్కడ ఉన్నారు వారి కదలికలు ఎలా ఉన్నాయి అనే ఆధారంగా ఆపరేషన్ చేపట్టవచ్చును ఇటీవల వీటిని ఆధారం చేసుకొని అగ్రనేతల ఎన్ కౌంటర్లు జరిగినట్లు తెలుస్తుంది.ఆంధ్ర ఒరిస్సా బోర్డర్లపై నిఘాచత్తీస్‌గఢ్ లో రోజురోజుకు హిడ్మతో పాటు మరి కొందరిపై అగ్రనేతలపై నిఘా ఎక్కువ అవ్వడంతోపాటు వారి స్థావరాలైన కర్రిగుట్టలు అబూజ్ మఢ్ ప్రాంతాలను భద్రతా బలగాలు తరచూ చుట్టుముట్టుతున్నాయి.ఈ నేపద్యంలో మావోయిస్టు అగ్రనేతలు హిడ్మా దేవ్ జీ వంటి నేతలు ఇక్కడ ఉండటం సేఫ్ కాదని ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోబి) మకాం మార్చుతున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది.అప్రమత్తమైన కేంద్ర హోంశాఖ చత్తీస్‌గఢ్ తెలంగాణా (ఏవోబి) ప్రాంతాలలో హైలర్ట్ ప్రకటించింది.ఈ క్రమంలో ఏవోబి లోని మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టుల ఉణికి పసిగట్టి కూబింగ్ చేపట్టగా గ్రేహండ్స్ బలగాలకు మంగళవారం ఉదయంలో మావో యిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయి.గ్రేహండ్స్ బలగాల కాల్పుల్లో హిడ్మాతో పాటు మరో ఐదుగురు మృతిచెందారు.హిడ్మా మృతితో దండ కారణ్యం దిగాలుగా ఉంది.మృతి వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం కోసం మారేడుమిల్లికి బయలు దేరినట్లు తెలిసింది.

### అమిత్ షా డెడ్ లైన్ లోపే హిడ్మా హతం

మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత హిడ్మాను నవంబర్ 30 నాటికి హతం చెయ్యాలని కేంద్ర బలగాలకు హోంశాఖ మంత్రి అమిత్ షా డెడ్ లైన్ విధించారు.ఆయన ఇచ్చిన గడువు కన్నా ముందే హిడ్మాను ఎన్ కౌంటర్ చేసారు.తల్లి కోరిక తీరకుండానే అనంతలోకానికి..ఇంటికి రా బిడ్డా నిన్ను చూడాలని ఉంది.లేదంటే ఈ ముసలి వయస్సులో నిన్ను వెతుక్కుంటు నేనే అడవిలోకి వస్తాను..ఇక్కడే ఉంది ఎదో ఒక పని చేసుకొని బ్రతుకుదాం అని హిడ్మా తల్లి వేడుకుంది.చత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ హిడ్మా స్వగ్రామం పువ్వర్తి చేరుకోని హిడ్మా తల్లితో ముచ్చటించారు.లొంగిపొవాలని కోరారు.అమె సహపంక్తి భోజనం చేసారు.ఇది జరిగిన 10 రోజులు గడిచిన తర్వాత మారేడుమిల్లి అటవి ప్రాంతంలో కొడుకు మరణవార్త విన్న తల్లికి తీవ్ర విషాదానికిలోనైంది..అసలేం జరిగింది..మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా మృతిపై మేధావుల్లో అనేక సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. దండకారణ్యంలో అణువణువు తెలిసిన వ్యక్తి సుమారు రెండున్నర దశాబ్ధాలుగా ఎదురులేని శక్తిగా భద్రతా బలగాలను ముప్పుతిప్పులు పెట్టిన నేత అనేక ఎన్ కౌంటర్ల నుండి తృటిలో తప్పించుకోని తనకు ఎటువంటి పట్టులేని ఏవోబి ( మారేడుమిల్లి ) ఏరియా ఆ ప్రాంతం గురించి అంతగా తెలియని వ్యక్తి దండకారణ్యాన్ని వీడి ఏవోబి లోకి ఎందుకు వెళ్లాడు.షెల్టర్ తీసుకోవడానికి వెళ్లాడా..? లేక అక్కడ నుండి నల్లమలకా.. లేదా దేశం దాటి నేపాల్‌కి వెళ్తున్నాడా అనే సందేహాలు మేధావి వర్గాలు విశ్లేషకుల్లో ఉత్పన్నం అవుతున్న ప్రశ్న అయితే హిడ్మా దళంలో 100 నుండి 200 మంది వరకు సభ్యులు ఉంటారు.వీరందరూ ఎక్కడ ఉన్నారు సేఫ్ జోన్ కి వెళ్లేందుకు విజయవాడ వచ్చారా వచ్చిన సమయంలో నిఘా వర్గాలకు సమాచారం అందటంతో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారా అదుపులో ఉన్నవారిలో హిడ్మా ఉండటంతో హిడ్మాతో పాటు మరో 5గురిని ఎన్ కౌంటర్ చేసారా అన్న సందేహాలు పలువురిలో కలుగుతున్నాయి.. విజయవాడ పోలీసులకు ఓ ఇంట్లో పట్టుబడిన 27 మంది పట్టుబడినట్లు చెప్తున్నారు. మిగిలిన సభ్యులు ఎంత మంది ఉన్నారు.ఇంకా ఎక్కడ ఉన్నారు.అసలేం జరిగింది అన్నదానిపై మావోయిస్టులు నోరువిప్పితే ఈ ఎన్ కౌంటర్ పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుని మృతి

### వైద్యుడి నిర్లక్ష్యమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఆసుపత్రిలో జరిగిన వైద్యంలో వైద్యుడి నిర్లక్ష్యంతోనే బాలుడి మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు ఆందోళనకు చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం రాయికల్ మండల కేంద్రానికి చెందిన పొలాస విజయ్ నందిత దంపతులకు వేదా (5) అనే కుమారుడు ఉన్నాడు. సోమవారం తీవ్ర జ్వరంతో బాధ పడుతుండగా కోరుట్లలోని మమత పిల్లల ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకురాగా, బాలుడిని పరీక్షించిన వైద్యుడు మందులు రాసి ఇచ్చాడన్నారు. రాత్రి మళ్లీ జ్వరంగా ఉందని తల్లిదండ్రులు డాక్టర్ వద్దకు రాగా బాబు వీక్గా ఉన్నాడని డెక్స్రోజ్ ఎక్కించాలని వైద్యుడు సూచించగా ఇప్పుడు వీలు కాదని బాలుడు బాగానే ఉన్నాడని మందులు రాయించుకొని స్వగ్రామానికి వెళ్లారు. మంగళవారం వేదాంశ్ తీవ్ర ఆస్వస్థతకు గురికావడంతో చికిత్స కోసం మళ్లీ ఆసుపత్రికి తీసుకురాగా, బాలుని పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు సీపీఆర్ చేస్తుండగా మృతి చెందాడు. ఏలాంటి రక్త పరీక్షలు, వ్యాధి నిర్ధారణ జరగకుండానే మందులు రాసిచ్చాడని, ఇంజక్షన్ వేయడంతో బాలుడు మృతి చెందాడని, న్యాయం చేయాలని మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అసుపత్రికి చేరుకొని వారిని శాంతింపజేశారు. చికిత్స అందించడంలో నిరక్ష్యం చేయలేదుబాలుడికి చికిత్స అందిం చడంలో నిరక్ష్యం చేయలేదని వైద్యుడు మిట్టపల్లి రాజేష్ సూచిం చారు. బాలుడికి జ్వరంగా ఉండడంతో అవసరమైన మందులు రాసి ఇవ్వడం జరిగిందని, మరుసటి రోజు ఇంటి నుంచి వచ్చేటప్పటికి పరిస్థితి విషమం గా ఉందన్నారు. ఇంటి వద్ద బాబుకు ఫిట్స్ వచ్చి ఉండవచ్చని, ఆసుపత్రికి వచ్చిన వెంటనే బాలుడికి సీపీఆర్ చేసి బ్రతికించే ప్రయత్నం చేశామన్నారు.

# నిరు పేదల సొంతింటి కల సహకారం

### పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లి, ప్రభాతవార్త:** నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ల్యాగల మర్రి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద కుందేల లక్ష్మి దంపతులకు మంజూరైన ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా మంత్రి , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు గూడు కల్పించే మహత్తర కార్యక్రమం ప్రారంభమైందని, అర్హులైన ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసే దిశగా కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు.ఇందిరమ్మ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు పొందాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో అర్హులైన వారు ఉన్నట్లయితే వెంటనే అధికారులను సంప్రదించి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణం ఆలస్యమైతే, ఇతర అర్హులైన లబ్ధిదారు లను ఎంపిక చేసే పరిస్థితి వస్తుందని స్పష్టం చేశారు.కుందేల లక్ష్మి కుటుంబానికి నూతన గృహప్రవేశం సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే ప్రొసీడింగ్స్ వచ్చిన లబ్ధిదారులంతా త్వరితగతిన పనులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి , కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రూ.13 లక్షల 15 వేల రూపాయల విలువ గల 13 కళ్యాణ లక్ష్మి చెక్కులు, రూ.9 లక్షల 44 వేల రూపాయల విలువ గల 53 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎంపిడిఓ ప్రేమ్ సాగర్,తహశీల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీఓ శశి కుమార్ రెడ్డి,ఆర్ ఐ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మాజీ జెడ్పీటీసీ రాజేందర్ రావు, మాజీ ఎంపీటీసీ అంజయ్య, నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి,అమీరిశెట్టి మల్లారెడ్డి, పూసల తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, దికొండ మహేందర్, తడగొండ రాజు, తడగొండ తిరుపతి, కుంచె రాజేందర్, బొడ్డు రమేష్, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాలపై అవగాహన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:








జగిత్యాల జిల్లా ప్రజల్లో సామాజిక అంశాల పై చైతన్యం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. 2016 నుండి జగిత్యాల పోలీస్ కళా బృందం జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చేరువ అవుతూ, మానవ విలువలు,అభివృద్ధి, మూఢ విశ్వాసాల, మత్తు వ్యసన నిర్మూలన, చట్టాలపై అవగాహన, సైబర్ భద్రత, మహిళా భద్రత, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై పాటలు-నృత్యాల రూపంలో ప్రభావవంతమైన సందేశాలను అందించడం జరుగుతుంది. పోలీస్ కళా బృందం ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 150 అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పోలీసు కళ బృన్దద ముందుంటోంది అన్నారు. గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లో ప్రతిరోజూ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ కళా బృందం తమ ప్రదర్శనల ద్వారా ప్రజల్లోమంచి సందేశాలు చేరవేస్తూ మంచి స్పందనను పొందుతున్నారు. ఈ విస్తృత అవగాహన కార్యక్రమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో, సామాజిక వ్యవహారాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పడుతున్నాయి ఎస్పి అన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలోని లోని పూరనిపేట లో కోలువై ఉన్న శ్రీ శివ పంచాయిత లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో 2025 నవంబర్18 మంగళవారం రోజున కార్తీకమాసం పునస్కరించుకొని స్వామి వారికి అభిషేకము అనంతరము సామూహిక సత్యనారాయణ వ్రతం , తులసి కళ్యాణము ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంలకు భక్తుల స్వహస్త్రాలచే స్వామివారి కి పంచామృత అభిషేకం నిర్వహించారు. తదుపరి స్వామివారి కి రకరకాల పూల తో స్వామివారి ని అలంకరించి భక్తులకు దర్శనము ఇచ్చారు దర్శనతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఉదయం10గంటలకు జంటలచే సామూహిక సత్యనారాయణ వ్రతం తులసీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు పూజ అనంతరం వ్రతంలో పాల్గొన్నవారిని ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహా స్వామి ఉపాసకులు వేద, వాస్తు పండితులు శ్రీ అరూట్ల పూర్ణచంద్ర చార్యులు భక్తులకు ఆశీర్వచనాన్ని ఇచ్చారు అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మానకొండూర్‌లో విద్యార్థుల మానవహారం

మానకొండూర్: ప్రభాతవార్త :



నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాల నివారణ పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు మానకొండూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మానవహారం నిర్వహించారు.పల్లె స్టేజ్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి మత్తు పదార్థాలను నివారించాలని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.విజయ్ కుమార్,సిఐ బి.సంజీవ్,ఎంఈఓ మధుసూదన్ చారి, హెచ్ఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ,పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు అంగన్వాడి టీచర్స్, పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు నిరక్ష్యపు వైఖరి

**ఇండ్ల మధ్యలోనే పారవేసిన శునక మృతదేహం**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికులు నిర క్ష్యంగా వ్యవహరించారు గ్రామం లో చనిపోయిన శునకాన్ని ఇండ్లకు దూరంగా తీసుకెళ్లి వాటిని సరైన పద్ధతిలో పూడ్చిపెట్టడం లేదా దహనం చేయడం వారి ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ దానికి భిన్నంగా నిరక్ష్యంగా వ్యవహరించి, మృతి చెందిన శునకం మృతదేహాన్ని లక్ష్మీపూర్ ,ధర్మారం రోడ్డుపై ఇండ్ల మధ్యలో పారవేయడంతో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు వ్యవహరిస్తున్న తీరుపట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ పంచాయతీ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

**అట్టి ఇసుక ఈ నెల 20న బహిరంగ వేలం**

**తాహసీల్దార్ పుష్పలత వెల్లడి**

రుద్రంగి ప్రభాత వార్త:



అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ టిప్పర్ ని మంగళవారం ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కేంద్రంలో పట్టిబడింది. తాహసీల్ధార్ పుష్పలత తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పరులో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా స్థానిక ఇందిరాచౌక్ ప్రాంతంలో పట్టుకొని స్వాదీనం చేసుకున్నట్లు ఎంఆర్వో తెలిపారు. పట్టుకున్న ఇసుకున్న ఈ నెల 20న గురువారం ఉదయం 12 గంటలకు బహిరంగా వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు నిర్ణిత దారవతు సొమ్మును వేలం పాటకు గంట ముందు ఎంఆర్వో కార్యలయంలో చెల్లించాలని, వేలం పాటలో గెలుచున్న వ్యక్తి ధారవతు సొమ్ము పోను మిగత సొమ్ము 48 గంటలలో చెల్లించవలసి ఉంటుందని, లేని పక్షంలో వేలం పాట రద్దైనట్లు భావించవలసి ఉంటుందని తెలిపారు. వేలం పాటలో గెలిచిన వ్యక్తి ధారవతు సొమ్ము పోను మిగిత సొమ్ము చెల్లించిన తరువాతనే తాహసీల్ధార్ అనుమతి పొంది అట్టి ఇసుకను రావాణ చేయాలన్నారు. ఏ కారణం చేతనైన గాని ఇట్టి బహిరంగా వేలం రద్దు చేసే అవకాశం తాహసీల్ధార్ కు ఉంటుందని, అలాగే బహిరంగా వేలంలో పాల్గొను వారు నిర్ణిత సమయానికి హాజరుకావలని అన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని చందోలి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జోగు రాజలింగు ఇంటి ప్రహరి కి గేటు ఏర్పాటు చేయడానికి ధర్మారం కు చెందిన లక్ష్మన్ వెల్డింగ్ మిషన్ తో ప్రధాన గేటు పనులు నిర్వహిస్తుండగా మిషన్ కు అమర్చాల్సిన విద్యుత్ సరఫరా కోసం వైరు కనెక్షన్ ఇస్తుండగా అవగాహన రాహిత్యంతో 11 కేవీ కి వైర్ తగలడంతో ఇంటి యజమాని రాజలింగు,ఆయన బార్య మరియు వెల్డర్ లక్ష్మణ్ కు తీవ్ర గాయాలయ్యాయి.అనధికారిక విద్యుత్ వాడడం వల్లనే ప్రమాదం జరిగిందని విద్యుత్ ఏ ఇ రాకేష్ కుమార్ తెలిపారు.108 అంబులెన్స్ సిబ్బంది మహేష్,రాజేష్ ప్రథమ చికిత్స అందించి జగిత్యాలకు తరలించగా అక్కడినుండి ఇద్దరినీ మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు

## కిరాణం షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని మడక గ్రామంలో యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ సోదరి నూతన కిరణం షాపును పెట్టగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని కిరణ షాపును ప్రారంభించారు అలాగే వారికి శుభాకాంక్షలు తెలిపారు వారి వెంట చర్లపల్లి సురేష్,గొర్ల కుమార్, పర్శరాములు,నోముల సదారెడ్డి,తుడి సంపత్,కునారపు లింగయ్య,మ్యాకల వెంకటేష్,గుంపుల ఐలయ్య,వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## డ్రగ్స్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలి

**అదనపు కలెక్టర్ దాసరి వేణు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని, డ్రగ్స్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో నాశాముక్త్ భారత్ ఐదు సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. 4జి, 5జి, 6జి టెక్నాలజీ పరుగులెత్తుతున్న తరుణంలో దాన్ని అందుపుచ్చుకొని మరింత ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో జీవితం అలవర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం విద్యార్థులు అందరితో డ్రగ్స్ నివారించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ, ఆర్డీవో గంగయ్య, ఎంఈఓ సురేందర్, సిడిపిఓ కవిత, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, సూపరిండెంట్ రాజయ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణ లత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు

**మేడిపల్లి / భీమారం, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల, ఒడ్యాడ్, రాగోజీపేట, వెంకట్రావుపేట, కాచారం, కట్లకుంట, పోరుమళ్ళ, దమ్మన్నపేట, కల్వకోట, వల్లంపెల్లి, మాచాపూర్, కమ్మరిపేట, విలయతబాద్, కొండాపూర్, రంగాపూర్ గ్రామాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి కేసు వర్కర్ రజిత గంగాధర్, రాజేష్, గౌతమి, శారదతో పాటు వివిధ గ్రామాలలో వివిధ హోదాల అధికారులు ప్రజలకు, పాఠశాల లోని పిల్లలకు బాల్యవివాహంపై అవగాహన కల్పించారు.స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష వరకు జరిమాన విధించబడునన్నారు. బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక




శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వేజర్స్ షైనీ మాథ్యు, భాగ్యలక్ష్మి, బాలారక్షక భవన్ అవుట్ రిచ్ వర్కర్ శ్రీవాణి ప్రిన్సిపాలు నాగ సుధా రాణి, జిల్లా పరిషత్ హెచ్, ఎం అబ్దుల్ హైమద్ సహాయ ఎన్ జి ఓ శ్యామల, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, స్కూల్ ప్రధానో పాధ్యాయిలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, మేడిపల్లి లో ధనలక్ష్మి, శారద, స్వప్న, నర్మద, గీతారాణి, ఆశావర్కర్స్, ఏఎన్ఎమ్ గ్రామ పెద్దలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం ర్యాలీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



బాలికల జిల్లాస్థాయి అస్మిత లీగ్ అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ అన్నారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్, పాఠశాల విద్యార్థినిలు, కోరుట్ల పట్టణంలో ర్యాలీ గా వెళ్తూ ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలని నినాదాలతో , నంది చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ మీదుగా ప్రధాన రహదారుల వెంబడి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు ఈనెల 24వ తేదీ రోజున మెట్టుపల్లి మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న పోటీలను విజయవంతం చేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నచిన్న ఆటలతో అథ్లెటిక్స్ పట్ల, అవగాహన కల్పించాలని, చిన్నారి బాలికలను చిన్నతనం నుండి క్రీడాకారులుగా తయారు చేయడమే ఉద్దేశంతో ఈ అస్మిత లీగ్ ముఖ్య ఉద్దేశం, మహిళలను క్రీడా పర్యావరణ బలోపేతం చేయడంతో జిల్లాలోని ప్రతిభ ను గుర్తించడానికి అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి జిల్లాలో గుర్తింపు బృందం పర్యటిస్తుందని తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ నేటితరం చిన్నారులు మొబైల్ చరవానికి అలవాటు పడుతున్నారని తల్లిదండ్రులు ఇప్పటికైనా గమనించి క్రీడల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్, పాఠశాల క్రీడా ఉపాధ్యాయులు సిహెచ్ శంకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. రాజ్యాంగ హక్కుల సాధన సభఈ నెల 26 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రావాలాన్నారు. రాజ్యాంగ హక్కులు సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు



పొనగంటి రాజయ్య,సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, అధ్యక్షులు మెట్టు ప్రకాష్, మ్యాకల రాజు, బంద్ర గంగయ్య, మెట్టు విజయరావు, మంచాల నరేష్, దుంపల అశోక్, పెండాలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం చిన్న మెట్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల రాజలింగం గౌడ్ మంగళ వారం రోజు మృతిచెందగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామానికి చేరుకొనిమృతుడి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి, అంతిమయాత్రలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు, మాజీ ఉపసర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, బుల్లె నరసయ్య, సంధి రెడ్డి అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# హలో మాల ఛలో ఢిల్లీ

**కథలాపూర్, ప్రభాతవార్త :** రాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ



అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కర పత్రాలను స్థానిఅంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్,జగిత్యాల జిల్లా ఇంచార్జి చేనల్ల సుమన్ రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, బత్తుల నరేష్, కోట శంకర్, బడే నగరాజ్, ఆకుల నారాయణ,జ్యోతి బాబు,లక్ష్మీ రాజాం, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**కోరుట్ల, టౌన్, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా కోరుట్ల పట్టణ పరిధి లోని మునిసిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువశక్తి అనేది సమాజం మరియు దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని,అందువల్ల పెద్ద సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో పాల్గొనడం చాలా అవసరం అని అంతే కాకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ డి.ఈ సురేష్, టీ పీ ఓ ప్రవీణ్ కుమార్,మేనేజర్ శ్రీనివాస్, 200 శీబీటీ మహిళలు మున్సిపల్ సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్17 ఖోఖో పోటీలకు ఎన్నికైన కేపీఎస్ విద్యార్థులు

**కోరుట్ల, టౌన్, ప్రభాతవార్త :**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-17 కోకో పోటీలు నవంబర్ 15వ తేదీ ఆదివారం కోరుట్లలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. వివిధ జిల్లాల నుండి పలువురు కోకో జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.ఈ పోటీల్లో జగిత్యాల జిల్లా తొలి స్థానం సాధించింది. పట్టణంలోని కేపీస్ విద్యార్థినులు అల్లె హేమ మరియు హాసిని అద్భుత ప్రతిభ ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించటముతో పాటు జట్టుకు విజయాన్ని అందించారనికెపిఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశా విద్యార్థినులు రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ఇదే విధంగా విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.88వేల 156 విరాళం

**కోరుట్ల, ప్రభాతవార్త :**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనాథ, పేద విద్యార్థుల కోసం ఢిల్లీలోని శ్రీ సుల్తాన్ చంద్ ట్రస్ట్ నుండి రూ. 88వేల 156 విరాళం అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ విలువైన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని గొప్ప విజయాలు సాధించాలని ఆశిస్తున్నానన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ట్రస్ట్ ఛైర్మన్ జి.డి. చౌధరి, ట్రస్టీ సభ్యుడు పి.ఎన్. శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# నగరాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ కలిసి అధికారులు చేసిన పనులను వివరంగా పరిశీలించారు. నగర అభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన టీ.యూ.ఐ.డి.ఎఫ్ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతకు రాజీపడకుండా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. "పనులు ఎంత వేగంగా, అంత నాణ్యంగా పూర్తయ్యేలా చూడండి," అని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్ ఆర్థిక స్థితి బలోపేతానికి ఆదాయ వృద్ధి కీలకమని తెలిపిన కలెక్టర్, లక్ష్యాలను చేరుకునేలా 100 శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలని ఆదేశం చారు. వ్యాపారస్తులందరూ తమ ట్రేడ్ లైసెన్సులు సకాలంలో రిన్యువల్ చేసుకోవాలని, ఈ ప్రక్రియను అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు.



పట్టణ పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోడ్లపై చెత్త పేరుకుపోకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని, "రోడ్డుపై ఒక్క ప్లాస్టిక్ కవర్ కూడా కనిపించకూడదు" అని స్పష్టం చేశారు. చెత్త సేకరణ వాహనాలు సమయానికి తిరగాలని, షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో..ఈఈ మున్సిపల్ రామన్, కార్పొరేషన్ విభాగాధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

### కొడిమ్యాల పిహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్లు, ఫార్మసీ, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. ఫార్మసీలో మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, ఎక్స్పైరీ డేట్ పరిశీలించి మాత్రమే పేషెంట్లకు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. ఇమ్యూనైజేషన్ గదిలో పిల్లల టీకాలు సరైన ఉష్ణోగ్రతలో భద్రపరచాలని సూచించారు. ల్యాబ్‌లో రక్తపరీక్షలు సమయానికి చేసి, రిపోర్టుల ఆధారంగా తగిన చికిత్స అందించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం మానవ ఆరోగ్యం, కుటుంబ జీవితం, సామాజిక నిర్మాణం మీద చూపే దుష్ప్రభావాలను వివరించిన డాక్టర్ ప్రమోద్ కుమార్, సిబ్బంది మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్య అధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, డిపిఓ (ఎన్సిడి) రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ అసిస్టెంట్లు కుతుబుద్దీన్, సత్యప్రసాద్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, ఫార్మసీ స్టాఫ్, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జిల్లా గొర్రెల పెంపక దారుల సహకార సంఘ నూతన డైరెక్టర్‌గా సదానందం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల సమావేశం మంగళవారం జిల్లా కేంద్రం లో జరిగింది. ఇందులో భాగంగా జిల్లా నూతన కమిటీ వేసినట్లు సంఘ నిర్వాహకులు తెలిపారు. సహకార సంఘం జిల్లా నూతన డైరెక్టర్ గా చిగురుమామిడి గ్రామానికి చెందిన ముక్కెర సదానందం ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. తన ఎన్నిక కు సహకరించిన అన్ని గ్రామాల అధ్యక్షులకు సదానందం ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ మన జిల్లా సహకార సంఘం కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గొర్రెల పెంపక దారుల సంఘ అభివృద్ధి కొరకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తూ కులబంధావులకు ముక్కెర సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, వివిధ మండలాల, గ్రామాల గొర్రెల పెంపక దారుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తా

### జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త :



నియోజకవర్గ అభివృద్ధి కొరకు అందరితో కలిసి పని చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారుసారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలోసారంగాపూర్ మండలానికి చెందిన 16 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 4 లక్షల 69 వేల రూపాయల చెక్కులను,23 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 23 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ పంపిణి చేశారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ రోల్ల వాగు ప్రాజెక్టు పూర్తికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు అటవీ పర్యావరణ అనుమతుల్లో జాప్యం వల్ల ఆలస్యం అవుతుంది అని అన్నారుప్రాజెక్ట్ పూర్తికి ఎంపీ అరవింద్ సహాకారం అవసరం ఉందని,వారితో మాట్లాడడం జరిగింది అన్నారు.అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని అన్నారుఅత్యధిక ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జగిత్యాల కు వచ్చాయన్నారుతెలంగాణ రాష్ట్రంలో దశాబ్దం కాలం తర్వాత రేషన్ కార్డులు పంపిణీ తో పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. నిరుపేదల సొంతింటి కల సాకారం కోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టి,విడతల వారిగా లబ్ధిదారుల ఖాతాలలో నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారుగెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకుంట అని అన్నారుసన్న బియ్యం పంపిణీ తో పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారురైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ అమలు చేసి,సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారుదాదాపు ప్రతి గ్రామంలో ఉచిత విద్యుత్ పథకం మెజారిటీ ప్రజలకు అందుతుందన్నారుసీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదలకు ఒక వరం లా మారింది అన్నారు. సీఎం సహాయ నిధి ఆన్లైన్ చేయటం ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యనికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారుఅత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్,ఎమ్మార్వో వహీద్ , పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి,అర్ ఐ వెంకటేశ్,మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ రెండో వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**డిసెంబర్ రెండవ వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మొన్న నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో డిసెంబర్ రెండవ వారంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిర్వహించడానికి తీర్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే హైకోర్టులో ఎంపీటీసీ జెడ్పిటిసి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లు పెండింగ్లో ఉన్నదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 3000 కోట్లు మంజూరు చేసిందని ఆ నిధులు గ్రామాలలో పాలకవర్గం లేకపోతే నిధులు వెనుకకు వెళ్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు

## తెలంగాణ పత్తి రైతుల సమస్యలను పరిష్కరించండి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణలోని పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 202526 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, త్తి రైతులను రక్షించాలని కేంద్ర టెక్స్‌టైల్స్ యూనియన్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు అధికారిక లేఖ పంపినట్లు ఎంపీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ గారు పేర్కొన్నారు. ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారు. పత్తి కొనుగోలు మొత్తం విలువ ?52.25 కోట్లు, అందులో ?15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. ఇప్పటికే మొంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు. అదేవిధంగా, పత్తి మిల్లర్లు అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, ఎల్1 ఎల్2 విభజన సమస్య, స్లాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు. ఈ చర్యలతో రైతులకు న్యాయమైన ధరలు, సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

## ఫైర్ స్టేషన్ పై అవగాహన సదస్సు

గోదావరిఖని ,ప్రభాతవార్త:




అడ్డగుంటపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల కోసం ఫైర్ స్టేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల పర్యవేక్షణా పర్యటనలో భాగంగా గోదావరిఖని ఫైర్ స్టేషన్ లో జరిగింది.సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ప్రమాదాలను ముందుగానే ఎలా నివారించాలి అనే అంశాలను వివరించారు. ఫైర్ స్టేషన్ లోని విభాగాలను ప్రత్యక్షంగా చూపించి, ఫైర్ ఇంజిన్ ఉపయోగం, అత్యవసర పరికరాల విధానాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ,"నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులు" అంటూ ప్రజా భద్రతకు సంబంధించిన చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని, ఇలాంటి అనుభవపూర్వక కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంచుతాయని అన్నారు.

## ఇది యుద్ధం కాదు, మానవ హననం

ఫేక్ ఎన్‌కౌంటర్లపై దేశవ్యాప్తంగా ఆగ్రహం

కూనంనేని సాంబశివరావు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



దేశంలో మావోయిస్టుల పేరుతో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు మానవ హక్కులను రేగదీస్తున్నాయని, అడవుల్లో అమాయకుల రక్తం కార్చడం ప్రజాస్వామ్యానికి నేరుగా విరుద్ధమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటన లో తీవ్రంగా మండిపడ్డారు. మాడేరుమిల్లిలో నాయకుడు హిడ్మాపై జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఆయన "నిర్మమమైన, బూటకపు హత్య"గా వర్ణించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దూకుడు విధానాలు దేశాన్ని జంగిల్‌రాజ్ వైపు నెడుతున్నాయని కూనంనేని ఆరోపించారు. "కోడిగుడ్డి కూడా పగలగొట్టడానికి కారణం చూస్తారు..కానీ ఇక్కడ మనిషిని చంపడానికి మాత్రం ప్రశ్న కూడా ఉండడం లేదు.ఏది నేరమో, ఎవరు నేరస్థులో కోర్టులే నిర్ణయించాలి..కానీ కాల్చేసి తర్వాత కథలు చెప్పే పాలన మనసును కలచివేస్తోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను సన్మానించిన

## కాంగ్రెస్ నాయకులు రాము గౌడ్

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటి సరి జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించినందుకు మంగళవారం సచివాలయంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రాము గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జూబ్లీ హిల్స్ ఎలక్షన్ గెలుపు పట్ల పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుదరి రాము గౌడ్ మాట్లాడుతూ... రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎంపీటీసీ, జడ్పిటిసి లను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదాని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌడ సంఘం నాయకులు జవ్వాజి ప్రసాద్ గౌడ్, రాష్ట్ర బంజారా కార్యదర్శి రవి నాయక్ పాల్గొని, ఉపఎన్నిక విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కోసం అందరం కలసి ముందుకు సాగాలని వారు సూచించారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.50,208

మెట్‌పల్లి,ప్రభాతవార్త:




మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం హుండీ లెక్కింపు మంగళవారం ఒక్కరోజే మొత్తం రూ.50208/లు సమకూరినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా అమ్మవారి హుండీ రూ.6258/,సేవా టికెట్ల ద్వారా రూ.43,950/లు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు కూకట్ల రాజేందర్, రాజ మొగిలి,అనిల్ రావ్,గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## రహదారిని త్రవ్విన వ్యక్తిపై ఆర్డీవోకు పిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి అనుబంధ గ్రామం రేగుంటలో భీమన్న దరి, సయ్యద్ మీర్ చేను,రొటిబండ దరి ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారిని ఓ వ్యక్తి అక్రమంగా త్రవ్వటం పట్ల ఆప్రాంత రైతులు మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్ కు,తహసీల్దార్ నీత లకు పిర్యాదు చేసారు.రైతులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే రహదారి త్రవ్వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని,సదరు వ్యక్తిని ఈవిషయం అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదని రైతులు అన్నారు.అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రహదారి సమస్య పరిష్కరించాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతులు పెద్దులు,రాజగంగారాం,నారాయణ,లింగం,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండువరుసల రహదారి నిర్మాణం కోసం వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల శివారు పెద్దగుండు నుండి కోనరావుపేట,భూషణ్ రావుపేట మీదుగా చింతకుంట గ్రామం వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు కొనరావుపేట గ్రామస్తులు మంగళ వారం వినతిపత్రం అందజేశారు. ఈరోడ్డు ప్రస్తుతం ఆర్ అండ్ బి పరిధిలో ఉందని,ప్రజల ఇబ్బం దులు దృష్టిలో ఉంచుకుని రహ దారి నిర్మాణం కోసం నిధులు మంజూరి చేసి, నిర్మాణం పనులు తొందరగా చెపట్టాలని డివిజన్ ఇంజనీరింగ్ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జక్కని పరందాములు,ఇంద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం రెండో విడత రూ.లక్ష ప్రోత్సాహకం

### సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

గోదావరి ఖని,ప్రభాత వార్త:



సివిల్స్ ఇంటర్వ్యూల దశలో ఉన్న తెలంగాణ యువతకు సింగరేణి నుంచి మరో ఉత్సాహ వంతమైన ప్రోత్సాహం. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సింగరేణి సహకారంతో నడుస్తున్న రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని విస్తరిస్తూ, ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్య ర్థులందరూ రెండో విడతగా లక్ష రూపాయల ఆర్థిక సాయం పొందేలా అవకాశం కల్పిస్తున్నట్లు సీఎండీ ఎన్. బలరామ్ మంగళవారం ప్రకటించారు. దరఖాస్తులను నవంబర్ 21వ తేదీ లోపు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సమర్పించాలని సూచించారు. అర్హత నిర్ధారణ అనంతరం త్వరలోనే రెండో విడత ప్రోత్సాహకాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

## సురక్షిత ప్రయాణంకు మొదటి ప్రాధాన్యత

### రాత్రి 11గంటల తరువాత అత్యవసరమైతే అనవసరంగా ప్రయాణాలు చేయవద్దు

### రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:




వాహనదారులు సురక్షి తంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమా దాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిరక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారు. రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదన్నారు. వాహనంలో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సిపి తెలిపారు.




## మాదకద్రవ్య పట్టణంగా తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణాన్ని మాధక ద్రవ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దామని మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్మికులతో మాదగద్రవ్యాలను తీసుకోనని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నషా ముక్త భారత్ అభియాన్ కింద మనందరం ఐక్యమై సమాజం కుటుంబం స్నేహితులు తోపాటు మనం కూడా భాగమై మాదకద్రవి రైతంగా ఉంటామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినట్లు పేర్కొన్నారు. మెట్ పల్లి పట్టణం మాదకద్రవ్య పట్టణంగా ప్రజలను సమాజాన్ని మార్చడానికి శక్తి మేరకు దృఢమైన నిర్ణయం తీసుకుందామని సిబ్బందిని, కార్మికులను ప్రతిజ్ఞ చేయించారు. మన నుంచి మొదలై పట్టణం లో కూడా నషా ముక్త భారత్ దిశగా కృషి చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఓ రాజేంద్రప్రసాద్, ఆర్ఓ మీర్జా అజ్మతుల్లా బేగ్, ఆర్ ఐ అక్షయ్ కుమార్, టిఎంసి సోమిడి శివ, జేఏవో రమేష్, సీనియర్ అకౌంటెంట్ చైతన్య, టి పి ఎస్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పద్మ, ఆర్పీలు, బబ్బురి లక్షి ్మ, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## బీఫ్ మార్కెట్‌ను తరలించాలని వినతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 17వ వార్డులో బీఫ్ మార్కెట్ తరలించాలని మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశామని 17వ వార్డ్ నాయకులు దుర్గం శేఖర్ స్థానిక విలేకరులతో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు శిథిలావస్థలో ఉన్నాయని తెలిపారు. వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీలు నూతనంగా నిర్మిం చాలని కమిషనర్‌కు విన్నవిం చామన్నారు. వార్డులో పశువులను కోసి అదే డ్రైనేజీలో వ్యర్థ పదార్థాలను పారవేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పశువుల వదశాలను వారికి కేటాయించిన బీఫ్ మార్కెట్ కు తక్షణమే తరలించాలని కమిషనర్ కు విన్నవించామన్నారు. పశువుల వ్యర్థాలు వల్ల విపరీతమైన దోమలు , దుర్గంధ వాసన విపరీతంగా వస్తున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరామన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చెయ్యాలి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు లో వెంగవంతం చెయ్యాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత నిర్వాహకులను ఆదేశించారు. మండలం లోని చిల్వా కోడూరు, చెందోలి కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంట వెంటనే మిల్లులకు తరలించాలని వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.వెంట ఆర్ ఐ జీవన్, ఫాక్స్ సిబ్బంది హఫీజ్, మహేష్ పాల్గొన్నారు.



## భారతీయ సంస్కృతి, సనాతన ధర్మమే మన బలం

హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా

కుటుంబ వారసత్వ రాజకీయాలతో దేశానికి ముప్పుయువకులారా.... రాజకీయాల్లోకి రండి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవాభా

సంస్కృతి, సనాతన ధర్మమే మన బలమని వాటిని పరిరక్షి ంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు కుట్ర చేస్తున్నాయని బండి సంజయ్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందరం ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టించి దేశాన్ని ఐక్యంగా ఉచుతూ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మమే భారతదేశానికి బలమని, మన మట్టిలోనే ఆ బలం ఉందని అన్నారు. కుటుంబ రాజకీయ వారసత్వ రాజకీయాలతో దేశానికి ప్రమాదమని పేర్కొన్న కేంద్ర మంత్రి యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో "సర్దార్!!150 యూనిటీ మార్చ్" పేరిట కార్యక్రమం సిరిసిల్ల లో నిర్వహించారు. నెహ్రూ యువ




కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంఛార్జీ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్, అదనపు కలెక్టర్ నగేశ్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.మన కుటుంబంలో విబేధాలుంటే....పక్కనున్న వాళ్లు ఆ విబేధాలను తమకు అనుకూలంగా మార్చుకుని లాభం పొందాలనుకుంటారని మన దేశం ఐక్యంగా లేకపోతే... పక్కనున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విబేధాలను వాడుకుని భారత దేశ ఐక్యతను దెబ్బతీసి విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2047లో భారత్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష ్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు క్రుషి చేస్తున్నారని చెప్పారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడినారు . ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందు బాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూ చించారు. సీజనల్ వ్యాధులు, పరి సరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు.



గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేశానికి ఆదర్శంగా సహకార సంఘాల అభివృద్ధి

కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్రావు!!



గంభీరావుపేట, ప్రభాతవార్త:

దేశానికి ఆదర్శంగా రాష్ట్రంలోని సహకార సంఘాలు అభివృద్ధి చెందినట్లు ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక సహాయం కోసము ఇతరులపై ఆధారపడకుండా సహకార సంఘాల ద్వారా స్వయం సమృద్ధి సాధిస్తున్నాయన్నారు. దేశానికి ఆదర్శంగా సహకార సంఘాల అభివృద్ధి జరుగుతున్నట్లు వివరించారు. అద్దె భవనాల్లో కొనసాగిన సహకార సంఘాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా సొంతభవనాల్లో కొనసాగుతున్నాయని అదేవిధంగా సహకార సంఘాల ద్వారా గిడ్డంగులు, రైస్ మిల్లులు ఏర్పాటు జరుగుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా 93 వేల సహకార సంఘాల గాను, వాటిలో 63 వేలు పనిచేస్తున్నట్లు తెలిపారు. అందులో 905 సహకార సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సహకార సంఘాల ద్వారా జరిగిన లావాదేవీలతో ప్రత్యేక వాటాధనంపై రైతులకు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా రూ. 140 కోట్ల పంట రుణాలు ఇచ్చినట్లు దీంతోపాటు రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక, విద్యా తదితర రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. ఒకరికి ఒకరు తోడై సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. సహకార సంఘాల వారోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిఎస్ఓ రామకృష్ణ, వెంకటేశం, రమాదేవి, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్, ఉపాధ్యక్షుడు రామాంజనేయ గౌడ్ లతోపాటు పలువురు డైరెక్టర్లు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమోషన్ కల్పించాలని నల్ల బ్యాడ్జితో నిరసన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆయా గ్రామాల్లో సెస్ పరిధిలో పని చేస్తున్న అసిస్టెంట్ హెల్పర్ లు ప్రమోషన్ కల్పించాలని సోమవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.విధుల్లో భాగంగా పగటి సమయములో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ హెల్పర్ లు మాట్లాడుతూ గత సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఇప్పటికి ప్రమోషన్ కల్పించక పోవడం బాధాకరమన్నారు. చాలిచాలని వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో భాగంగా ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఉద్యోగం నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం కనికరం లేదన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా రాత్రిభవళ్ళు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్న మా భాధలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా ఉన్నతాది కారులు స్పందించి వెంటనే హెల్పర్ లు గా ప్రమోషన్ ఇవ్వాలని అసిస్టెంట్ హెల్పర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అసిస్టెంట్ హెల్పర్ లు పాల్గొన్నారు.



## సెస్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల సోదాలు

..సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని సహకార విద్యుత్ సరఫరా సంఘం సెస్ కార్యాలయంలో విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సెస్ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ రికార్డులు, దస్త్రాలను వారు స్వాధీనం చేసుకుని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సి.ఐ. అనిల్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు

## భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:

భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు. క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఈఈ రాజేష్, మున్సిపల్ మేనేజర్ సంపత్ పాల్గొన్నారు.




## సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట నవంబర్ 18, ప్రభాత వార్త



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్,గొల్లపల్లి సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని ఉత్సవ కార్యక్రమాలు 18వ తేదీ మంగళవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ఓంకారం,జ్యోతి ధ్యానం,సుప్రభాతం,వేద పఠనం,పతాకా విష్కరణ,నగర సంకీర్తన,కలశపూజ,అష్టోత్తర శతనామావళి,మహా రుద్రాభిషేకం,గణపతి హోమం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ గావించి సాయంకాల వేళ గొల్లపల్లి వేణుగోపాల స్వామి గుడి వద్ద నుండి బొప్పాపూర్ గ్రామంలోని సత్యసాయి మందిరం వరకు సత్యసాయి బాబా వారి చిత్రపటాన్ని రథంపై ఊరేగిస్తూ భజన కీర్తనలు ఆలకిస్తు రథయాత్ర చేపట్టారు.ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు సత్యసాయి మందిరంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చివరి రోజైన 23వ తేదీన ఆదివారం రోజున స్వామివారి 100వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సంస్థ వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని సత్యసాయి బాబా సేవాసంస్థ నిర్వాహకులు భక్తులను కోరారు.

## అండర్ 14 క్రికెటర్ కు సన్మానం

.ఉన్నత స్థాయిలో రాణించాలని క్రీడాకారునికి ప్రోత్సాహం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ఆశ్రిత్ సాయి అనే విద్యార్థి అండర్ 14 క్రికెట్ కు ఎంపిక అయ్యాడు. సెప్టెంబర్ పదవ తేదీన రాజీవ్ నగర్ లో జరిగిన అండర్ 14 జిల్లా జట్టు కోసం సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో నుండి 30 మంది క్రీడాకారులను సెలెక్ట్ చేయగా ఉత్తమ ప్రతిభ చూపిన 18 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు.ఇందులో సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ఆశ్రిత్ సాయి అనే మాస్టర్ మైండ్ స్కూల్ సిరిసిల్ల విద్యార్థి జిల్లా జట్టు కు ఎంపిక కావడం జరిగింది.కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీ లో పాల్గొనేందుకు వెళ్తున్న విద్యార్తిని తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు జలగం ప్రవీణ్ శాలువాతో సత్కరించి అభినందించారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్టానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షి స్తూ ఆశ్రిత్ సాయికి నూతన క్రికెట్ బ్యాట్ ను ప్రోత్సాహంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పొన్నాల పరుశురాం,ఆరేపల్లి బాలు,పార్టీ నాయకులు మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,గట్టు లింగా రెడ్డి,మహేష్ క్రికెట్,కోచ్ చుంచుల కిషన్ తదితరులు పాల్గొన్నారు..

## మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ

గ్ణంభీరావుపేట, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల నివారణపై గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారము ప్రతిజ్ఞ నిర్వహించారు. "నషా ముక్తభారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని లక్ష ్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్షి ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఎస్ఎస్ పిఓ ధర్మపురి, డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, జగన్నాథం, మహేష్, శైలజ, భార్గవి లతోపాటు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా**

**కొనుగోలు చర్యలు చేపట్టాలని ఆదేశించిన కలెక్టర్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు నర్సింగాపూర్, అంతర్గాం, తాటిపల్లి చల్ గల్, మోరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని,తూకం విధానాన్ని,17 తేమశాతం నిర్వహణను కేంద్రాల వద్ద వసతులను సమీక్షించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కొనుగోలు చేయాలి.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కేటాయించిన క్లస్టర్ అధికారులు రైతులకు అవసరమైన సేవలు, తాగునీరు,బరువు యంత్రాల నిర్వహణ,ధాన్యం కొనుగోలు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలి అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి,డిసిఓ మనోజ్ కుమార్, డిఎం జితేందర్ ప్రసాద్, మండల తహసిల్దార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గంకు అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 13 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమానంతరం తల ధర్మారం గ్రామానికి చెందిన బర్ల రాజేశం తల్లి లచ్చవ్వ అనారోగ్యంతో మరణించక వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్, సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాల పంపిణీమండలంలోని రైతు వేదికలో బీర్పూర్ మండలానికి చెందిన 74 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు, 16 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన నాలుగు లక్షల 51వేల విలువ గల లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పాటుపడుతూ ఉంటానని చిన్నతనంలోనే కుటుంబ సభ్యులతో సేవాభావం అలవాడిందని తను పుట్టి పెరిగిన అంతర్గం గ్రామంలో చిన్నతనంలో 1975 సంవత్సరంలో చదువుకునే రోజుల్లో గ్రామంలో ఇండ్ల నిర్మాణంలో కుటుంబ సభ్యులు భాగస్వామ్యం అయ్యారని అంతర్గం గ్రామంలో తమ కుటుంబం భూమి ఇవ్వడం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టారని అదే మొట్టమొదటి ఇందిరమ్మ కాలనీ అని పిలవబడిందని తెలిపారు. ఆరోజు నుండి ప్రజలకు సేవ చేయాలి అనే ఆలోచన సేవ చేయాలని గుణం తన కుటుంబ సభ్యుల నుండి అలవాడిందని తెలిపారు.ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు కావటానికి కృషి చేశానని బీర్పూర్ మండలం బీర్పూర్ మండల అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తున్నానని మొదటి విడతలో ఎమ్మెల్యేగా గెలిచి పూర్తిస్థాయిలో చేయలేకపోయాను అని రెండవసారి ఎమ్మెల్యేగా మీ ఆశీర్వాదంతో మళ్ళీ గెలిచానని అందుకే నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తున్న అని నియోజకవర్గానికి బీర్పూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు పథకాలు మంజూరు చేపించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు నిత్యం సేవ చేస్తూ ప్రజల బాగోగులు చూడాల్సిన బాధ్యత తనకు ఉందని ఎప్పటికి కూడా తనకు రాజకీయ జీవితం ప్రసాదించిన ప్రజలకు నిత్యం సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రామచంద్రరావు, నరసింహస్వామి టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్,ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేష్, ఎం.పీ.ఓ మధుసూదన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, గిరి ధావర్లు శ్రీనివాస్, రాహుల్, వ్యవసాయ అధికారి తిరుపతి, నాయకులు నారపక రమేష్, ముక్క వెంకటేష్ యాదవ్,మహిపాల్ రెడ్డి, సుశీన్, హరీష్, రిక్కల ప్రభాకర్, పర్వతం రమేష్, శీలం రమేష్,టెంపుల్ డైరెక్టర్లు ధావన్ పల్లి జగన్ చెక్కపల్లి సత్యం,మరియు వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది మానస

**108 సిబ్బంది మానసను అభినంధనలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలోని 108 సిబ్బంది మంచాల మానస చాక చక్యంగా వ్యవహరించి ఒకరి ప్రాణాలను కాపాడి ఆ కుటుంబాల అబి నందనలు అందుకున్నారు. అర్ధరాత్రి ప్రాం తంలో జగిత్యాల రూరల్ మం డలం చిన్నగట్టు ఆంజనేయస్వామి దగ్గర బైక్ కారు ఎదురేదురుగా డికొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.తక్షణం 108 లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు.ఇద్దరికి గాయాలు కాగా ఒకరు ప్రాణా పాయ స్థితిలో ఉండగా 108 సిబ్బంది మంచాల మానస ప్రథమ చికిత్స చేసి తక్షణం ప్రభుత్వాలు చేర్పించి ప్రాణాలు కాపాడారు. దీంతో మానసను కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## వేతనాలు అందజేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సిబ్బందిమండల కంప్యూటర్ సెంటర్ లో పనిచేస్తున్న ఎం సి సి ఆఫీస్ మెయింటెనెన్స్, ఎస్ ఎస్ జీ అన్ని మండల కార్యాలయాలలో విధులు నిర్వహిస్తూ వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నాము మాకు ఎస్ ఎస్ జీ లో వేయకుండా జిల్లా సమాఖ్యలో నుంచే కంప్యూటర్ సెంటర్ లో పనిచేస్తున్న ఆఫీస్ మెయింటెనెన్స్ ఎస్ ఎస్ జీ ల కోరిక మేరకు జిల్లా సమాఖ్య లు ఇచ్చే విదంగా వెసులు బాటు కల్పించాగలరని ఎం సి సి మండల ప్రతి నెల జీతాలు చెలించటట్టు ఏర్పాట్లు చేయగలరని కోరారు 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వేతనాలు చెల్లింపు జరిగేలా కృషి చేస్తానని తెలిపారు

# జగిత్యాల వార్త



## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల రూరల్ ఎస్.ఐ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఉమా సాగర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని తన నివాసంలో మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు రూరల్ పరిధిలో శాంతి భద్రతలు,నేర నియంత్రణ, ప్రజా సేవలను ప్రాధాన్యతగా తీసుకుం టానని తెలిపారు కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రజాసేవలో పారదర్శకత,స్పందన శీలత ముఖ్యం అని సూచించారు.

## మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మెగా ఋణ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తుంది . ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఆద్వర్యంలో మహిళల సంక్షేమం కోసం మొదటి సంతకం మహాలక్ష్మి ్మ పథకం అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్ధేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం , మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత కరెంట్ ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,పెట్రోల్ బంక్ , మహిళలకు వడ్డీ లేని ఋణాలు,అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ ,సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో పూర్తికాబోతున్నది . ఒక మహిళ వివధ స్థాయిల్లో ,వివిధ బాధ్య తల్లో ఎలా ఉంటుందో వివరించిన రీజనల్ హెడ్ కి ,ఒక సాదారణ మహిళా గా చిన్న షాప్ తో ప్రారంభించి ఋణాలు తీసుకుని సకాలంలో కడుతూ ఆర్థికంగా ఎదిగిన జిల్లా మహిళా అధ్యక్షురాలికి అభినంధనలు . యూ బి ఐ బ్యాంకు మెగా ఋణమేళా ఏర్పాటుచేయడం అభినందనీయం జిల్లా ఇప్పటి వరకు తీసుకున్న ఋణాలు 100 శాతం ( 0 శాతం ఎన్ పి ఏ ) రీపేమెంట్ చేయడంలో రాష్ట్రంలో ముందంజలో ఉండటం మన జిల్లాకు గర్వకారణం. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ,బ్యాంక్ అందిస్తున్న రుణాలను సద్వినియోగ చేసుకొని ఆర్థికంగా వారి కుటుంబం అభివృద్ధి చెందాలని అందుకు మన జిల్లా మంత్రిగా , ఒక అన్నగా మహిళలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# రోడ్డు పనులు చేపట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రోడ్ల అభివృద్ధి విషయంలో మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తిమ్మాపూర్ మండల అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై అఖిలపక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించారు. వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ నుండి పోరండ్ల వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండల అఖిలపక్ష నాయకులు మంగళవారం ఉదయం తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు రాస్తారోకో చేసిన అనంతరం పోలీసులు రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, సుగూర్తి జగదీశ్వరా చారి, మాతంగి శంకర్, మాతంగి అశోక్ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ నుండి పోరండ్ల వరకు రోడ్డుకు



రెండు కోట్ల రూపాయలు మంజూరి చేసిందన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆ పనులను ప్రారంభించలేదని ఆరోపించారు. వెంటనే పనులు చేపట్టి రోడ్డు సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ ప్రజలపై ఎమ్మెల్యే వివక్ష చూపుతున్నారని నాయకులు ఆరోపించారు. రోడ్డు పనులను ప్రారంభించకుంటే రానున్న రోజుల్లో కోర్టు అనుమతి తీసుకుని రహదారి దిగ్బంధం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# అల్ఫోర్స్ విద్యార్థులు ఒలంపియాడ్ తుదిదశకు ఎంపిక

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



గణితశాస్త్రం ద్వారా విద్యార్థులకు చాలా పలు విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని,ఈ శాస్త్రంలో పట్టు సాధించే విధంగా కృషి చేయాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ తుది దశకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలను చాలా సమగ్రంగా సముచితంగా తెలపాలన్నారు. వివిధ స్థాయిలలో నిర్వహించబడేటువంటి పరీక్షలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించడంతోపాటు విజయం సాధించే దిశగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.శ్రీనివాస రామానుజన్ భారతదేశ గణిత శాస్త్రానికి చేసిన కృషి చాలా విశిష్టమైనదన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయటానికి వివిధ స్థాయిలో నిర్వహించినటువంటి పోటీ పరీక్షల్లో ఘనవిజయం వైపు పయనిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో శ్రీనివాస్ మ్యాథ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ప్రాథమిక దశలో పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ద్వితీయ దశకు ఎంపికైనారని చెప్పారు.ప్రథమ స్థానం పొందిన విద్యార్థులుబి.శ్రీక్షిత 3వ తరగతి, జె. యశ్వంత్ రెడ్డి 4వ తరగతి,జి. శ్రీయాన్ రెడ్డి, పి.సాద్విని 5వ తరగతి,ఎ.రీతిక 6వ తరగతి, జి. సహాన్ 7వ తరగతి , ఎన్ సహార్ష్ 8వ తరగతి, ఏం శ్రేయాన్ కార్తీక్ 9వ తరగతి లు కైవసంచేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు. వీరిద్దరిని కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్



ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# పోలంపల్లిలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ లో విజన్ రిస్క్యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎమ్ బిఏ(నిషా ముక్తి భారత్ అభియాన్) ప్రాంతీయ అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ పై అవగాహన కల్పించారు. మాదాక ద్రవ్యాల వినియోగం ద్వారా ఏర్పడే ఆర్థిక నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మేడారం కరుణాకర్, డాక్టర్ కుమారస్వామి,గ్రామ కార్యదర్శి మధుమిత, సంస్థ ప్రతినిధి ప్రేమ్, కమ్యూనిటీ మొబిలైజర్ రాము, యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని రీజినల్ మేనేజర్ కార్యాలయ సముదాయంలో ఆర్టీసీ సిబ్బంది, మంగళవారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి సూచనల మేరకు రీజినల్ మేనేజర్.బి.రాజు ఆధ్వర్యంలో సిబ్బందిచేత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తామని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## బండ సురేందర్ రెడ్డి మృతి పట్ల పలువురి సంతాపం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి సోమవారం మృతి చెందడంతో,కరీంనగర్ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి పలువురు నాయకులు మంగళవారం సంతాపం ప్రకటించారు..అందులోఎఐఎఫ్ బి జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పుట్ట మధు,ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్,సుద్దాల దేవయ్య,అభ్యర్థి పురామల్ల శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యదర్శి వసుదేవ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, ఎఐఎఫ్ బి రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసాద్, బుచ్చిరెడ్డి, అంబటి జోజిరెడ్డి, కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, కొండా దయానంద్, బండారి శేఖర్,ఇతర జిల్లాల కార్యదర్శులు పాల్గొని నివాళులు అర్పించారు. సురేందర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

మానకొండూర్:(ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్ లో వికాస తరంగిణి,చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరంలో 129 మంది మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.వైద్య శిబిరానికి మానకొండూర్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. చెల్మెడ ఆనందరావు ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య సేవలను అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు గౌతమ్ రావు,కిషన్, శ్రీమతి, అశోక్ రావు, మల్లిఖార్జున్,వెంకటనారాయణ,రవీందర్ రావు, రామస్వామి, చల్మెడ ఆనంద రావు ఆసుపత్రి,సివిఎం ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

# బండి అన్న.. ఈటల అన్న.. గీదేందన్న.. మా ఓట్లు వచ్చేసరికి గింత లొల్లా

### నేతల ఆవేదన.. ఈటల ఇలాకాలో.. ఫ్లెక్సీలలో ఈటల ఫోటో మాయం.. మరోసారి బయటపడ్డ అంతర్గత కలహాలు..





**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకంటే.. భారతీయ జనతా పార్టీలో ఒక తల్లి భయం.. ఒక తండ్రి భయం.. అధిష్టానం భయం.. కొన్ని పద్ధతులు ఉంటాయి. అలాంటిది గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ల మధ్య ఎక్కడ ఏం జరిగిందో.. తెలియదు కానీ, లోకానికి చూడ.. వీరిద్దరు బాగానే ఉంటారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు ఇరువురు నేతల మధ్య సతమతమవుతున్నారు. నిన్న, మొన్నటి దాక బిజెపి పార్టీ నుండి పోటీ చేసే నియోజక వర్గంలోని అభ్యర్థులకు బిఫాంలు ఈటల ఇస్తాడా..? బండి ఇస్తాడా..? అన్న మీమాంసలో కొట్టుమిట్టాడుతున్న బిజెపి శ్రేణులకు మల్లోమారు బిగ్ షాక్ తగిలింది. ఈ నెల 19 బుదవారం హుజురాబాద్ నియోజకవర్గ వేదికగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణాన్ని సర్వంగా సుందరంగా అలంకరించి, కాషయవనంగా తీర్చిదిద్దారు. అంత బాగానే ఉంది. పట్టణంలో పలుచోట్ల పెట్టిన ఫ్లెక్సీలలో ఎక్కడ కూడా ఈటల రాజేందర్ ఫోటో లేకపోవడంతో ఈటల వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరే గిందేందన్న.. నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్‌కుమార్‌ను రెండు సార్లు ఎంపిగా మేమంత కష్టపడి గెలిపిస్తే.. ఇప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఆవులు.. ఆవులు.. పొట్లాడి లేగకాళ్లు విరిచి నట్లుగా మమ్మల్ని మనోవేదనకు గురిచేస్తున్నారని హుజురాబాద్ అసెంబ్లీ పరిదిలోని బిజెపి శ్రేణులు ఇద్దరి నేతల తీరుపై ఆసహానం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా సబ్బండ వర్గాల సహాకారంతో బిసి ఉద్యమం నడుస్తున్న ఈ తరుణంలో సంపన్నులైన ఇద్దరు బిసి నేతలు ఈటల రాజేందర్, బండి సంజయ్‌కుమార్‌లు ఐక మత్యంగా ఉండి, హుజురాబాద్ నియోజకవర్గం లోని కార్యకర్తలతో పాటు రాష్ట్రంలోని బిజెపి శ్రేణులకు బిసి సామాజిక వర్గాలకు బలంగా నిలవల్సిందిపోయి, ఎవరికి వారు బిజెపి అధిష్టానం సైక్యతకు ముప్పు వాటిల్లే విదంగా ఒకరు తెల్ల అంటే.. మరోకరు నల్ల అంటూ మీకు మీరు మాటల తూటాలతో బలప్రదర్శనలు చేసుకోవడం నియోజకవర్గంలో తోటి రాజకీయ పార్టీల ముందు చూలకనైపోతున్నామని బిజెపి పార్టీ శ్రేణులు అందులో ఈటల వర్గం నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ దేశంలో ఉన్న 80శాతం హిందూవులు ఒక్కతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని, బండి సంజయ్‌కుమార్ పిలుపునిస్తే.. దానికి బిన్నంగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ కౌంటర్ ఇస్తూ కులాలపై... మతాలపై రాజకీయ పునాదులు నిలబడవని, ఈటల మాట్లాడడం మరోమారు రాష్ట్రంలో పెద్ద దుమారమే రేగింది. ఈ తరుణంలో నేడు హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ బూత్ అధ్యక్షుల సమావేశంలో దిశ, నిర్దేశం బిజెపి అధిష్టానం చేసేది ఉంది. ఈ సమావేశానికి బండి సంజయ్ కుమార్‌తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు బిజెపి సీనియర్ నేతలు హజరవుతున్నారు. ఇంతకి ఈ సమావేశానికి ఈటల రాజేందర్ వస్తాడా..? రాడా..? అన్న అంశంపై నియోజకవర్గంలో తర్జన, భర్జనలు జరుగుతున్నాయి.

### ఈటలను డమ్మి చేయడానికే ఫోటోలు మాయం..

మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను ఉద్దేశపూర్వకంగానే ఫ్లెక్సీలలో ఆయన ఫోటోలు పెట్టలేదని ఈటల వర్గీయులు సూటిగా ప్రశ్నిస్తు న్నారు. ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ నియోజకవర్గంలో తిరిగి ఆయన బలం పుంజుకోకుండా ఒక పథకం ప్రకారమే బిజెపి పార్టీలోని కొంతమంది ఆయనను వ్యతిరేకిస్తు న్నారని ఈటల వర్గీయులు వాపోతున్నారు. హుజురాబాద్ పట్టణంలో నాటి సైకిళ్ల పంపిణీ మొదలుకుని, నేడు జరుగుతున్న బూత్ అధ్యక్షుల సమావేశం వరకు నేతల మధ్య గీసుకున్న లక్ష్మణరేఖ వారివురి భేధాభిప్రాయలను బయటవేస్తున్నదని ప్రజలు వాపోతున్నారు. ఫ్లెక్సీలలో ఫోటోలు వేయకపోవడం సాంకేతిక లోపం కాదని, ఉద్దేశపూర్వకంగా జరిగిందని ఈటల వర్గీయులు వాపోతున్నారు. నిజంగా చెప్పాలంటే హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికలు జరిగేనాటికి హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ఉన్న ఓటర్లు రెండు, మూడు వేల మధ్యనే అని, నాడు ఎమ్మెల్యేగా పోటిచేసిన పుప్పాల రఘుకు పడిన ఓట్లు తేటతెల్లం చేసింది. ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ జాతీయ పార్టీ గుర్తుపై పోటి చేసిన తరుణంలో.. అయ్యో పాపం.. బిఆర్ఎస్ అధిష్టానం ఈటల రాజేందర్‌కు అన్యాయం చేసింది అంటూ నియోజకవర్గ ప్రజల్లో వచ్చిన సానుభూతి కేరటాలు యావత్తు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రులు, వివిధ సంస్థల చైర్మన్లు, ఎమ్మెల్యేలు ఎవరు ఎంత గింజుకున్న ఈటల రాజేందర్‌ను ఆ రోజు ఓడించలేకపోయారు. అప్పుడు బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన ఈటల రాజేందర్ 2023లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఈటల రాజేందర్ బిజెపి అభ్యర్థిగా ఇక్కడ హుజురాబాద్‌లో ఆయన పోటీ చేయడం.. మరో అడుగు గజ్వేల్‌లో బిజెపి ఎమ్మెల్యేగా పోటీ చేయడం రెండు చోట్ల అడుగులు వేసేసరికి రెంటికి చెడ్డ నారయణగా మిగిలిపోయారు. అతర్వాత అక్కడ ఎంపిగా గెలవడం అది వేరే కోణం. గడిచిన రెండు సంవత్సరాలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్‌కు నాటి పూర్వ వైభవం ఎంతమాత్రం తగ్గలేదు. ఆయన పార్లమెంట్ వైపు అడుగులు వేసిన హుజురాబాద్‌లో ఆయనకు ఇంక సానుభూతి మిగిలే ఉంది. ఈటల ఈ మధ్య కాలంలో నియోజకవర్గంలో పలుమార్లు పర్యటించడం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులుగా తనను నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను గెలిపించుకుంట అని ఈటల అభయం ఇవ్వడంతో ఆయన కార్యకర్తల్లో ఉత్సాహం నిండుకుంది. మరో 20 రోజుల్లో స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ రానున్న తరుణంలో ఈటలన్న.. బండి అన్న.. ఇద్దరి పొట్లాట వల్ల రేపు మా బ్రతుకు రాజకీయంగా ఏందని.. నియోజకవర్గంలోని బిజెపి పార్టీ శ్రేణులు ఆత్మవలోకనంలో మునిగి తెలుతున్నారు. వీరి ఇద్దరి మధ్య అధిష్టానం పులిస్టాఫ్ పెట్టకపోతే బిజెపికి నియోజకవర్గంలో తీవ్రనష్టం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని ఈటల రాజేందర్, బండి సంజయ్‌కుమార్ కార్యకర్తల మనోభావాలను గుర్తించాలని రాజకీయ విశ్లేషకులు ఇరువురు నేతలను కోరుతున్నారు. నేటి నియోజకవర్గ సమావేశానికి ఈటల వస్తాడో.. రాడో.. వేచి చూడాలి. అయిన్పటికి నియోజకవర్గంలో బిజెపి పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇద్దరు నాయకులు కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఇద్దరి బలాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉపయోగించి, బిజెపి పార్టీ శ్రేణులను గెలిపించుకునే బాధ్యత మీ ఇద్దరి మీద లేదా..? అంటూ నియోజకవర్గంలో చర్చలు జరుగుతున్నాయి.




## నేడు నిర్వహించే బిసిల సదస్సుకు తరలిరండి

### దూదెకుల, నూర్‌భాష సంఘం అధ్యక్షులు బందే అలీ



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** బిసి హక్కులు బిసిలకే దక్కాలని, బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించే బిసి సదస్సుకు మద్దతు పలికేందుకు తరలిరావాలని దూదేకుల, నూర్‌భాషా సంఘం మండల అధ్యక్షులు మహ్మద్ బందే అలీ పోస్టర్ ఆవిష్కరించి పిలుపునిచ్చారు. మంగళవారం దూదేకుల నూర్‌భాషా సంఘం జమ్మికుంట మండల అధ్యక్షులు బందేఅలీ, గుల్జార్ మస్జిద్ అధ్యక్షులు హుస్సేన్, మస్జిద్ మత గురువు జహిరుల్ ఖాద్రి, అష్రఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ సజ్జులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును మహిళలు, యువత, విద్యార్థులు, బిసి నాయకులు, కార్యకర్తలు, మేదావులు, బిసి రిజర్వేషన్ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సదస్సు వక్తలుగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవులు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళి మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేషంలు హజరవుతున్నట్లు వారు తెలిపారు. బిసి వర్గాలకు చెందిన అన్ని కులల్లోని విద్యార్థులు నిరుద్యోగులు, మహిళలు, యువకులు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న బిసి నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న ఎప్పటికైన అధికారంలోకి వచ్చే అన్ని పార్టీలను 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లకు, కోర్టులు అడ్డురాని విధంగా, రాజకీయ సమ్మతంగా చట్టం చేయాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వంలోను ఈ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బిసిలలో ఎ, బి, సి, డి వర్గీకరణ విద్యా, ఉద్యోగ రంగాల్లోనే కాదు.. రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దూదెకుల సంఘం నాయకులు వహీద్, అక్బర్, అలీం, రషీద్, విఆర్ చారి, ఫక్రోద్దిన్, షరీఫ్, అరీఫ్, అబ్బులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా డబ్ల్యూజెఐ ఉపాధ్యక్షునిగా నర్సిని కేదారి నియామకం



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా మంగళవారం జరిగిన సమావేశంలో జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నర్సిని కేదారిని జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకుంది. దేశంలో శక్తివంతమైన బిఎంఎస్ అనుబంధ సంఘం డబ్ల్యూజెఐ జర్నలిస్టు కార్మికుల కోసం ఏళ్ల తరబడి సేవలందిస్తున్నదని రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్ అన్నారు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, జర్నలిస్టుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. జమ్మికుంట నుండి అంచెలంచెలుగా ఎదిగిన నర్సిని కేదారి నియామకం డబ్ల్యూజెఐకి మరింత బలం చేకురుతుందని కర్ణాకర్ అన్నారు. కేదారి ఎన్నిక పట్ల జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేసారు. తన నియామకానికి కృషి చేసిన డబ్ల్యూజెఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాథుని ప్రమోద్, రాష్ట్ర నాయకులు టి సత్యనారయణలతో పాటు జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌లకు కేదారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా కోర్కల్ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి ఆలయ కమిటి చైర్మన్, ప్రవాస భారతీయుడు కర్ర హరీన్ రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకురాగా కోర్కల్ తో పాటు వివిధ గ్రామాల నుండి తరలి వచ్చి వందల భక్తులు పాల్గొనగా బాజా భజంత్రీ వాయిధ్యాల నడుమ వేద పండితుల మంత్రోచ్ఛరణలతో కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. దీనికి ముందు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మధ్య సుదర్శన నృసింహ మహాయాగం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సంగ సమ్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం పాటుపడాలి

**మాదకద్రవ్యాల వినియోగాన్ని**

**పూర్తి స్థాయిలో నిషేదించాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్‌లతో కలిసి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బందిచే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ, మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువంటి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించవద్దని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి .వనజ, ఏసిపి గజి కృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధన కోసం బిసిలను బలి కోరుతారా

**చరిత్రలో నిలిచేలా బిసి ఉద్యమాలను చేపడుతాం**

**ఎంపీ వంశీని ఉద్యమానికి మద్దతు కోరిన దాసరిఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసి రిజర్వేషన్ల సాధన కోసం బిసిల బలి కోరుతున్నారా అని బిసి జెఎసి చైర్మన్ దాసరి ఉష నిలదీశారు. పార్టీపరంగా బిసి కోటా అమలు చేస్తామంటే సర్కారుపై యుద్ధం తప్పదని, రాజ్యాంగ సవరణతోనే 42బిసి రిజర్వేషన్ల అమలుకు శాశ్వత పరిష్కారం చేకూరుతుందని ఆమె అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని మూన్ గార్డెన్‌లో బిసి జెఎసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, బిసి ఉద్యమ బలోపేతం కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా అన్ని కులలాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జిల్లా జెఎసిలో చోటు కల్పించారు. వారందికి ఈ సందర్భంగా ఉష నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. మేమెంతో మాకంతా అనే నినాదంతో బిసి రిజర్వేషన్ల సాధన కోసం ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లకోసం జరిగే ఉద్యమంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచేలా బహుజనుల ఉద్యమాన్ని చేపడుతామని ఉద్ఘాటించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణతో ఫోన్‌లో మాట్లాడిన దాసరి ఉష బిసి ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరగా, ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. బిసి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా బిసి జెఎసి వైస్ చైర్మన్ కొండి సతీష్, జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, పెద్దపల్లి బీసీ యూత్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీధర్, సలేంద్ర కొమురయ్య, రజక సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, యాదవ సంఘం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నార్ల అంజయ్య, శాలివాహన సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాయమల్లు, బొల్లం భూమేష్, అబ్దుల్ మాలిక్, కందుల సదాశివులు, తోట రాజ్ కుమార్, దేవరకొండ రాజేష్, విజయగిరి శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేన రవి, చెలకల యుగేందర్ యాదవ్, ఎస్ శారద, కొమ్మరాజుల సతీష్, బీరం రవి, బోడకుంట సుభాష్, వెంకటేశ్వర్లు, భూమయ్య, దాసరి రామస్వామి, కన్నం రవీందర్, బి మల్లేశం, సదయ్య, కోమటిపల్లి రాజేందర్, అలువాల రాజేందర్, తూడి సురేష్, దొడ్డా అశోక్, ఎల్లస్వామి, బొంకూరి సదయ్య, బొంకూరి ఐలయ్య, తూడి శ్రీధర్, గాజుల రమేష్, వేముల నరేష్, మొగిలి, బీరయ్య, అరుణక్క, రాజేంద్రప్రసాద్, తమ్ముడు బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులున్నారు.

## మారేడుమిల్లి ఫైరింగ్‌పై న్యాయ విచారణ డిమాండ్

గోదావరిఖని,ప్రభాతవార్త:



మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన సంఘటన బూటకపు ఎన్‌కౌంటర్ అని సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆరోపించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం వినిపించే వారిని అణచివేయడానికే ఈ చర్య జరిపారని పార్టీ నేతలు పేర్కొన్నారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న లు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో, ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు నాయకులపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరపాలని కోరారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే విరమించి, పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు.

## పెరిక సంఘం జిల్లా కన్వీనర్‌గా బోడకుంట సుభాష్ నియామకం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంఘాల జె ఏ సి సమావేశంలో, జిల్లా బీసీ జె ఏ సి చైర్మన్ దాసరి ఉష బోడకుంట సుభాష్‌ను పెరిక సంఘం పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా నియమించి నియామక పత్రాన్ని అంద జేశారు.




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ అమలుకు బలమైన ఉద్యమం అవసరమని ఆమె పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన బీసీ నాయకులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఎఎల్‌పి, ఓసిపి 2కు చెందిన గ్రూప్ 2 ఎన్‌సిడబ్ల్యూ ఉద్యోగులకు ఆర్జీ 2 ఏరియాలో గల క్వార్టర్స్‌కు స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఎస్‌ఓటూజిఎం రాముడు, ఎఐటియుసి బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ శ్యాంసన్, ఎజిఎం పర్సనల్ అరవింద్ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, సివిల్ ఈఈ ప్రతాప రాజు, డివైపిఎం వేణు, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, జనరల్ అసిస్టెంట్ సమతా, గ్రూప్ 2 ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రాట్యుటీ సీలింగ్ పెంపు కోరుతూ విజ్ఞప్తి

**గోదావరిఖని,ప్రభాతవార్త:** బొగ్గు గని ఉద్యోగుల గ్రాట్యుటీ సీలింగ్‌ను రూ.25 లక్షలకు పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 2024 నుంచి తమ ఉద్యోగులకు, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగులకు అక్టోబర్ 2025 నుంచి 25 లక్షల సీలింగ్ అమలు చేసినట్లు తెలిపారు.కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు కూడా 11వ వేజ్ బోర్డు ఒప్పందం ప్రకారం జూలై 2021 నుంచే ఇదే సీలింగ్ అమలు చేయాలని ఆయన కోరారు. గ్రాట్యుటీ యాక్ట్1972లోని సెక్షన్ 4(5) ప్రకారం ఉద్యోగుల ప్రయోజనార్థం సంస్థలు ప్రత్యేక ఒప్పందం చేసుకోవచ్చని గుర్తుచేశారు.2017-2018 మధ్యకాలంలో గ్రాట్యుటీ సీలింగ్ అసమాన్య అమలుతో పలువురు ఉద్యోగులు నష్టపోయారని వేణు మాధవ్ పేర్కొన్నారు.




## ఉచిత గుండె వ్యాధి, కంటి వ్యాధుల నిర్దారణ పరీక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బసంత్ నగర్‌లోని అల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్ కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో గుండె వ్యాధి నిర్దారణ పరీక్షలు, కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అల్ట్రాటెక్ లాజిస్టిక్ డిప్యూటీ మేనేజర్ మధుకర్ సంగా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో నేత్ర వైద్య నిపుణులు డా.భవ్య సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్ అవసరమైన వారికి ఇసిజి, 2డి ఎకో, కంటి పరీక్షలు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ, భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు శాంతనో జాంబరే, రవీందర్ రెడ్డి, ఆసుపత్రి క్యాంప్ ఇన్‌చార్జ్ గజవెల్లి గణేష్ పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఆకట్టుకున్న సోషల్ ఫెస్ట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సోషల్ ఫెస్ట్ 2025 అందరినీ ఆకట్టుకుంది. గాయత్రి విద్యా సంస్థల అధ్యక్షులు అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి ఆధ్వర్యంలో ఈ ఫెస్ట్ జరిగింది. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, వినూత్న ఆలోచనలను బయటకు తేచ్చేలా ఈ కార్యక్రమం నిలిచింది. విద్యార్థులు చారిత్రక స్మారకాలు, పురాతన దేవాలయాలు, వాస్తుశిల్ప నమూనాలు, పరిశ్రమలు, అలాగే పెద్దపల్లి జిల్లా ముఖ్య ప్రదేశాలు ఆకర్షణీయంగా ప్రదర్శించారు. కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్, ఇస్రో రాకెట్, భారత పార్లమెంట్, ఇండియా గేట్, అయోధ్య, తిరుమల తిరుపతి దేవస్థానం, సమ్మక్కసారలమ్మ జాతర, తాజ్ మహల్, ఎన్టీపీసీ వంటి మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు బొమ్మలమ్మ గుట్ట, బోగుల్ల గుట్ట, అండాలమ్మ దేవాలయం, గంపేశ్వర ఆలయం, రామగిరి కిలా వంటి చాలామందికి తెలియని ప్రదేశాలను ప్రదర్శించి అవగాహన కలిగించారు. వారి కృషి, నిబద్ధత ద్వారా ఈ ప్రదర్శనకు విశేష విలువ వచ్చింది. పుస్తకాల ద్వారా మాత్రమే కాక, ప్రత్యక్ష అనుభవం ద్వారా కూడా వారు చాలా నేర్చుకున్నారు. సోషల్ టీచర్లు రిజ్వాన్, తేజస్విని, కృష్ణవేణి, కావ్య మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్ బూటకం

గోదావరిఖని ,ప్రభాతవార్త:




ఆంధ్రప్రదేశ్‌లో గత నెల 28న మావోయిస్టు నాయకుడు హిడ్మా, అతని సహచరులపై జరిగినట్లు ప్రకటించిన ఎన్‌కౌంటర్‌ను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయం పై పార్టీ జిల్లా కార్యదర్శి కే. రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఈ. నరేష్, ఐఎఫ్‌టియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి బి. అశోక్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

మల్యాల, ప్రభాతవార్త

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వెంటనే పూర్తి చేసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ (లోకల్ బాడీ) అన్నారు, మంగళవారం మల్యాల మండల కేంద్రంలో చేపట్టిన పలువురి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి ప్రభుత్వం సకాలంలోనే బిల్లులు తెలుస్తుందని,కనుక లబ్ధిదారులు వెంటనే తమ ఇండ్ల పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా మండలంలోని తాటిపల్లి శివారులో గల కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి, పాఠశాలలో అమలు చేస్తున్న లంచ్ మెనూ, తాగునీరు సదుపాయాలను పరిశీలించారు అంతేకాకుండా పాఠశాలలో సదుపాయాలతో పాటు భోజనం అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందున పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పాఠశాలల అభివృద్ధికినిధులు మంజూరు చేస్తుందని సద్వినియోగం



చేసుకోవాలని అన్నారు, ఆయన వెంట మల్యాల ఎంపీడీవో స్వాతి, మల్యాల గ్రామపంచాయతీ ఈవో సంగెం శ్రీకాంత్, కస్తూర్బా ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు

# కొండగట్టులో పెరిగిన భక్తులు రద్దీ

మల్యాల, ప్రభాతవార్త





కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పు దేవుడు కొండగట్టు అంజన్న దర్శనానికి కార్తీక చివరి మంగళవారం సందర్భంగా కొండగట్టు భక్తుల రద్దీ తో పోటెత్తింది, దీంతో దూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు గజగజలాడ చలిని లెక్క చేయకుండా కొండపైకి చేరుకొని శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు, ఆలయ ఆవరణలో ఎటు చూసినా భక్తుల సందడి కనిపించింది, జై శ్రీరామ్, జై హనుమాన్, నినాదాలతో సంకీర్తనలతో మారు మొగాయి, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనంతరం శ్రీ భేతాళ స్వామివారి ఆలయానికి వెళ్లి అక్కడ స్వామివారి ని దర్శించుకున్నారు, దర్శనాల కోసం క్యూ లైన్ లో భక్తులు నిండిపోగా ,పరిసరాలలో కూడా దర్శనాని కోసం భక్తులు బారులు తీరారు, కార్తిక చివరి మంగళవారం కలిసి రావడంతో సాధారణం కంటే అధికంగా భక్తులు కొండగట్టుకు వాహనాల్లో తరలి రావడంతో వాహనాల పార్కింగ్ సమస్య ఎదుర్కొన్నారు, కాగా,అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించారు, ఆలయ ఈఓ శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో అధికారులు ఆలయంలో పర్యవేక్షి ంచారు,

# రుక్మాపూర్ పాఠశాలలో స్నేహిత

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళా సాధికారత బాలికల భద్రత విద్య పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పాఠశాలలో చదివే విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మండల విద్యాధికారి పి మోహన్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం స్నేహిత అవగాహన గురించి పలువురు వక్తలు ప్రసంగించారు. ఈకార్య క్రమంలో మండల విద్యాధికారి పి మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, స్నేహిత ఇన్చార్జి గట్టు శ్రీవాణి, ఉపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, సముద్రాల అంజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్కాసు రాధా, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ అరుణ




మేడం, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సంతోషిని, పంచాయతీ కార్యదర్శి ఎం విజయ, ఏ. ఈ .ఓ. ఎం. కవిత, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జె తిరుపతి ఉపాధ్యా యులు మాధవరపు శారద, సంగారభట్ల సురేందర్, సుంకె ఉమాదేవి, బండపల్లి మల్లికార్జున్, సి ఆర్ పి లు సురేందర్ ఉదయ్ అంగన్వాడి ఉపాధ్యాయుని లావణ్య,వి.వో మంగ, కవిత, కనుకయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

-- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు, ఓబీలు సంఘ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా...? లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని, అలాంటి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఐసిడిఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### -- హుజురాబాద్‌లో....

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు, ఓబీలు, సంఘ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని, డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏడిఎంసి మల్లీశ్వరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన గురుకుల విద్యార్థి

మల్యాల ,ప్రభాతవార్త



మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థి కామలి అండర్ 17 యోగ బాలికల విభాగంలో రాష్ట్రస్థాయిలో ఎంపికై సిల్వర్ మెడల్ సాధించినట్లు తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థి కమిలిని ప్రిన్సిపల్ మానస, పి. ఇ. టి. బి. మధు లిక లు అభినందించారు,

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా ప్రతిజ్ఞ

మల్యాల, ప్రభాత వార్త



యువత దేశ అభివృద్ధికి శక్తిగా నిలవా లంటే మత్తు పదార్థాల నుండి విముక్తి అవసర మని మల్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మోనిక అన్నారు,ఈ సందర్భంగా " డ్రగ్స్ ఫ్రీ ఇండియా" సందేశాన్ని మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు, ప్రతి ఒక్కరు తమ కుటుంబాలు సమాజం ,మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని దేశాన్ని మత్తు పదార్థాల నుండి విముక్తి చేయడం కోసం పాటుపడాలని వైద్యాధికారి సూచించారు, కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు,

## ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ మోసం

-- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలన పేరిట సంబరాలు చేపట్టాలనుకోవడం విడ్డూరంగా ఉందని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు నష్టం చేసేదని అన్నారు. బుధవారం హుజురాబాద్ లో తలపెట్టిన బూత్ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బిసి రిజర్వేషన్ల డ్రామా చేసి, చేతులు దులుపు కోవాలనుకున్న, నేడు చేతులు కాలే పరిస్థితి ఏర్పడిందన్నారు. 55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బిసి రిజర్వేషన్ల కోసం పాటు పడిన దాఖలాలు లేవని, నేడు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట చేసిన డ్రామాలన్ని ఫెయిల్ అయ్యాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్, తుర్పాటి రాజు, కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణా రెడ్డి, బత్తిని నరేష్, ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కోయ్యలు తగలబెడితే భూసారం తగ్గుతుంది

రుద్రంగి ప్రభాత వార్త:

వరి కొయ్యలు తగలబెడితే భూసారం తగ్గడమే గాకా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటాయని మండల వ్యవసాయాధికారిని ప్రియదర్శిని వెల్లడించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారిని జ్యోతి తో కలిసి ఏవో ప్రియదర్శిని పంటల నమోదు పరిశీలన లో భాగంగా 200 సర్వే నంబరు లని పరిశీలించి, రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ.. వరి కొయ్యలను కాల్చడం వల్ల ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని, వరి కొయ్య కాలకు నిప్పుపెడితే భూమి సారాన్ని కోల్పోవడంతో పాటు దిగుబడి తగ్గుతుందని, ప్రకృతి సమతుల్యాత దెబ్బతింటుందని, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు చేకూరుతుందని తెలిపారు.వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుందని, పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయని, వరి కొయ్యలను పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుందని, ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుందన్నారు. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్



ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోతాయి. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని రైతులకు సూచించడం జరిగింది. వరి కొయ్యకాలును కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని, ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గడంతో పాటు దిగుబడి తగ్గుతుందన్నారు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని, పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని తెలిపారు.

# వేములవాడ వార్త

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలంలో వివధ రకాల వ్యాధులతో భాదపడుతున్న పందొమ్మిది మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల 500 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక రైతు వేదిక భవనంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, బైరి గంగమల్లయ్య, పిడుగు లచ్చిరెడ్డి, రాజరెడ్డి, రాహుల్, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

త్వరలోనే చందుర్తి .. మోత్కూరావు పేట రోడ్డు నిర్మాణం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి నవంబర్ 18 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 50 మంది లబ్ధిదారులకు 17 లక్షల 30 వేల విలువ గలముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు..ముఖ్యమంత్రి సహనిధి నుండి పలు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వారికి వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గతంలో దివగంత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభం చేశారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు..మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనం తెలిపారు..గతంలో 60 సంవత్సరాలలో రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో బహుళార్థక ప్రాజెక్టులు నిర్మాణం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ సుమారు 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పులు కేవలం కెసిఆర్ 9 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పును చేసి రాష్ట్రాన్ని దివాళా



తీయించారన్నారు..రాష్టాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో నెట్టిన రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమం ఆపడం లేదన్నారు..అందులో భాగంగానే ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 ల కే సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు...త్వరలోనే చందుర్తి మోత్కూరావు పేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు రావడం జరిగిందని త్వరోలోనే పనులు ప్రారంభం కానున్నాయి తెలిపారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, నాగుల శంకర్, ఎగోలపు శ్రీనివాస్, మర్రి కృష్ణ, గసికంటి ప్రభాకర్, ఈసరి శ్రీనివాస్, పుల్కం మోహన్, నేతి కుంట జలపతి, సంటి ఏసుదాసు, ముస్కు ముకుంద రెడ్డి, భీమరాజు కనకరాజు, కాసారపు శ్రీనివాసరెడ్డి, దారం చంద్రం పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

చందుర్తి నవంబర్ 18 ప్రభాతవార్త



మాదకద్రవ్యాలను నిర్మూలించాలని ప్రధానోపాధ్యాయులు ముఖేష్ అన్నారు.చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల వాడకాన్ని నిషేధించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ,కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా,మాదవి నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటవీభూమి అక్రమిస్తే కఠిన చర్యలు

క్షేత్రస్థాయిలో కబ్జాపై అధికారుల విచారణ..

సెక్షన్ ఆఫీసర్ మోహన్‌లాల్

"వార్త" కథనానికి స్పందన

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:

అటవీ భూమిని కబ్జా చేసిన, చెట్లను నరికి వేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ లాల్ అన్నారు.మండలంలోని ధర్మారం గ్రామంలో అటవీ భూమి కబ్జాపై అధికారులు విచారణ చేపట్టారు. ఇటీవల అటవీ భూమి కబ్జా అనే శీర్షిక "వార్త" దినపత్రికలో ప్రచురితంగా కాగా అటవీ అధికారులు స్పందించారు. ఎఫ్ఎస్ వో మోహన్‌లాల్ క్షేత్రస్థాయికి వెళ్లి చదును చేసిన అటవీ భూమిని సందర్శించారు. అటవీ భూమిలో తొలగించిన వృక్షాలను, చదును చేసిన భూమిని పరిశీలించారు. భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి కంచెను వేస్తామని వెల్లడించారు. అలాగే అటవీ భూములను అన్యక్రాంతంగా చదును చేస్తూ అక్రమించుకోవాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని అక్రమించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అలాగే చదును చేస్తున్న ట్రాక్టర్, జేసీబీ యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ బీట్ అధికారి అనూష ఉన్నారు.



## బావి నిర్మాణంపై అధికారుల విచారణ

చందుర్తి,నవంబర్ 18: ప్రభాతవార్త



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో సోమవారం రాత్రి బావి నిర్మాణం చేపట్టగా మంగళవారం సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామస్తులు,రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు.కాగా చెరువు భూమిలో అక్రమ బావి నిర్మాణం చేపట్టినట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయం తెలిసిందే.దీంతో క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ, సర్వేయర్ చామంతి,వర్క్ ఇన్స్పెక్టర్ మణికంఠ,ఆర్ ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ ఆనంద్ ఉన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మండల విద్యాధికారి

చందుర్తి,నవంబర్ 18: ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠ శాలను మంగళవారం మం డల విద్యాధికారి వినయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తరగతి గదులు,మధ్యాహ్న భోజన నిర్వాకుల పనితీరును పరి శీలించారు. ఉపాధ్యా యుల పనితీరు,విద్యార్థుల హాజరు నమోదును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం నిర్వహించాలని ఉపాధ్యాయులకు,మధ్యాహ్నం భోజన కార్మికులకు పలు సూచనలను చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇన్ చార్జీలు బాధ్యతతో మెలగాలి

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ ఇన్ చార్జీలు రైతులతో బాధ్యతతో మెలుగుతూ వరి ధాన్యం పక్రియను సజావుగా సాగించాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ అపరేటర్లకు సూచించారు. మంగళవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సూపర్ వైజర్లు, సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ అపరేటర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో సింగిల్ విండోచైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు, హమలీలతో సామరస్యంగా ఉండాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులకు తాగు నీరు, నీడ సౌకర్యం, ఇతర సదుపాయాలను కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో సెంటర్ ఇంచార్జీలు ఎవరి ఒత్తిళ్లకు గురికాకుండా వరి ధాన్యం క్వాటాలు చేపట్టాలని అన్నారు. సహకార సంఘం వ్యాపా రపరంగా ముందుకు వెళ్తుంది కాబట్టి సంఘానికి ఎలాంటి నష్టం రాకుండా చూసుకోవాలని అ న్నారు.సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులు వరి ధాన్యం పోసినప్పటి నుంచి నిర్ణీత తేమ శాతం వచ్చి తగు నాణ్యత



ప్రమాణాలు ఉన్నవరి ధాన్యాన్ని క్వాటా జరిపి రైసు మిల్లులకు ధాన్యం సరఫరా అయ్యే వరకు సెంటర్ ఇంచార్జీలు విధిగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రం లో ధాన్యం పోసిన వెంటనే వారి నుంచి ఆదార్, పట్టా దార్ పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్, బ్యాంకు పాస్ పుస్తకం జీరాక్స్ ప్రతులు విధిగా తీసుకొని ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు తమ విధి నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించరాదని, కొనుగోలు కేంద్రం లో గోనె సంచులు షార్టేజీ రాకుండా చూసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ప్యాడి సూపర్ వైజర్లు, సెంటర్ ఇంచార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, సంఘ సిబ్బంది, పాల్గొన్నారు.




# శివనామ స్మరణతో మారు మ్రోగిన మంథని

### కార్తీక దీపోత్సవంతో ఉట్టిపడ్డ భక్తి భావం

### కన్నుల పండుగ జరిగిన శివ కళ్యాణం

మంథని ప్రభాతవార్త:



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చివరి సోమవారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు మంథని పట్టణంలో శివ నామస్మరణతో ఆధ్యాత్మికత కార్తీక దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవ కార్యక్రమానికి మంథని పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జూనియర్ కళాశాల మైదానంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశారు. ఆది శివుడి కటౌట్ల ను భారీ స్థాయిలో ఏర్పాటు చేయడంతో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో వేద పండితులు అత్యంత భక్తి శ్రద్ధలతో శివ కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాల్సిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు క్యాబినెట్ సమావేశం ఉండటంతో వర్చువల్ గా భక్తులతో మాట్లాడారు. రాత్రి 11 గంటల వరకు జరిగిన ఈ దీపోత్సవ కార్యక్రమంలో గర్రెపల్లి మహేశ్వరి శర్మ తన ప్రవచనాలను వినిపించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు నృత్యాలతో అలరించారు. కార్తీకదీపం ఉత్సవానికి వచ్చిన భక్తులకు పులిహోర ప్రసాదం లింగం నారాయణ సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి చరణ్ (టీంకు), కిసాన్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, శశి భూషణ్ కాచే, ఆయిలి ప్రసాద్, కొత్త శ్రీనివాస్, జక్కం రంజిత్, అరెల్లి కిరణ్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిసి జెఎసి జిల్లా కో కన్వీనర్‌గా యుగేంధర్

ముత్తారం, ప్రభాతవార్త:



బిసి జెఎసి జిల్లా కో కన్వీనర్‌గా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన చెల్కల యుగేంధర్ యాదవ్ నియమితులయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం బిసి జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిసి జెఎసిలో జిల్లా చెర్ పర్సన్ దాసరి ఉష, కన్వీనర్ సలేంద్ర కొమురయ్య యాదవ్ నియామకాలు చేపట్టారు. ఇందులో బిసి జెఎసి జిల్లా కో కన్వీనర్‌గా చెల్కల యుగేంధర్ యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. అనంతరం యుగేందర్ యాదవ్ మాట్లాడుతూ బిసి వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉంటానని, ప్రభుత్వాలు అమలు చేయాల్సి న హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తానని అన్నారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిసి జెఎసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి యుగేంధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# యాత్ర దానంలో భాగస్వాములు కావాలి

## డిఎం శ్రావణ్ కుమార్

మంథని రూరల్ ప్రభాతవార్త:



టీజీఎస్ ఆర్టీసీ సామాజిక బాధ్యతలో భాగంగా వినూత్నమైన సేవా కార్యక్రమం యాత్రాదానాన్ని ప్రారంభించిందని దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంథని డిపో సిబ్బంది ఒక బస్సుకు విరాళాలు ఇవ్వగా ఇట్టి విరాళాలతో మంథని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులను రామప్ప, లక్నవరం విహారయాత్రకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ యాత్ర దానం కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు ప్రసిద్ధి దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహారయాత్రకు వెళ్లి అవకాశం పొందుతారనీ ఆయన తెలిపారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు, ఇతర సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులలోనూ ఆనందాన్ని పంచుకోవచ్చన్నారు. సమాజహితానికి ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు ఈ యాత్రాదానం కార్యక్రమంలో భాగస్వాములు కాగలరని కోరారు. మీరు అందజేసే ఆ విరాళం ఆధారంగా ఏసి, సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్ బస్సుల ద్వారా విహారయాత్రలను ఏర్పాటు చేయించుకోవచ్చని తెలిపినారు. యాత్రాదానం క్రింద బస్సులో బుకింగ్ కొరకు 9959225923 ,9948671514 నెంబర్లలో గాని లేదా మంథని డిపోలో సంప్రదించవచ్చని తెలిపినారు.

# అసత్యపు ప్రచారాలు చేయడం తగదు

### న్యాయం కోసం ఎంత దూరమైనా వెళ్తాం

### గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు

మంథని ప్రభాతవార్త:



హైకోర్టు న్యాయవాది గట్టు వామనరావు దంప తుల హత్య కేసులో అస త్యపు ప్రచారం తగదని వామన్ రావు తండ్రి కిషన్ రావు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై మండిపడ్డారు. మంగళవారం మంథనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సిబిఐ చర్యల పైన పుట్ట మధుకర్ అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన తెలిపారు. న్యాయవాద దం పతుల హత్య కేసులో మంథని మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందని ఆరోపిం చారు. సీబిఐ, న్యాయస్థానాల పట్ల గౌరవం ఉందని చివరికి న్యాయమే గెలుస్తుందని ఆయన తెలిపారు. హత్య కేసులో ఎన్ని ప్రలోబాలు పెట్టిన లొంగకుండా చివరకు న్యాయం వైపే ఉంటామని తెలిపారు.

# అద్దె భవనంలోకి ఆర్డిఓ కార్యాలయం

**మంథని ప్రభాతవార్త:** రెవెన్యూ డివిజనల్ కార్యాలయం స్థాన చలనం జరిగినట్లుగా అధికారులు మంగళవారం తెలిపారు. రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణం జరుగుతున్న తరుణంలో ప్రస్తుతం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ను పాత కార్యాలయం నుండి గోదావరి పుష్కర మార్గంలో బస్ డిపో ఎదురుగా గల ప్రైవేట్ బిల్డింగ్ లోకి మార్చినట్లు వారు పేర్కొన్నారు. ప్రజలందరూ గమనించి సేవలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# బొగ్గు నాణ్యతపై ఓసిపి Iలో క్విజ్ పోటీలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** బొగ్గు నాణ్యత వారోత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 సైట్ ఆఫీస్ వేదిక వద్ద బొగ్గు నాణ్యత మెరుగుదల, ప్రాముఖ్యత అనే అంశం మీద గని మేనేజర్ రావుల పాపయ్య ఉద్యోగులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన రాధాకృష్ణ, శంకర్, ఆరిఫ్, ప్రవీణ్, బుగ్గాజీ, సైండ్ల సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్‌లతో పాటు సర్వే విభాగం బదిలి వర్కర్ మహిళ ఉద్యోగులు మహమ్మద్ రేష్మా, మేక వేద ప్రియలకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా సేఫ్టీ విభాగం జనరల్ అసిస్టెంట్ బుగ్గాజి 58 సంవత్సరాల వయసులో ఇటీవలే మూడు కిలోమీటర్ల సైకిల్ రన్ పోటీలలో 3035 సంవత్సరాల యువతతో పోటీపడి ఆర్జీ 3 ఏరియా లెవెల్లో మొదటి స్థానంలో నిలిచి ఈనెల 24, 25 తేదీలలో భూపాలపల్లి జరిగే రీజనల్ మీటింగ్ ఎంపికైనందుకు ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు కుబెరి రమేష్, అజయ్ కుమార్, కిషన్, మధు, కోట రమేష్, రాజు, కోక సాయి స్వరూప్, ఎఐటియుసి పిట్ కార్యదర్శి డిటి రావు, నాయకుల ప్రభాకర్ రెడ్డి, తోకల ప్రవీణ్ రెడ్డి, గని ఉద్యోగులు పాల్గొన్నారు.



# అందె శ్రీ సంస్మరణ సభ విజయవంతం చేయండి



**మంథని ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ సంస్మరణ సభ విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న అంబేద్కర్ చౌరస్తాలో సహజ కవి అందెశ్రీ సంస్మరణ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కాసిం, పలువురు ప్రముఖులు పాల్గొంటారని ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రతి విద్యార్థి క్రీడా స్పూర్తితో ఉండాలి

### కాంగ్రెస్ నాయకులు తసంపల్లి




**మంథని ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం మంథని డివిజన్‌లోని సెంటినరీ కాలనీలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా స్విమ్మింగ్ టోర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ముందుడలన్నారు. అదే విధంగా బాలికల స్విమ్మింగ్ టోర్నమెంట్, పిల్లల క్రీడా ప్రతిభ వారి అభివృద్ధి స్పోర్ట్స్ బలోపేతంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనక్ ప్రసాద్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నషా ముక్ భారత్‌లో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి

## రామగుండం సిపి అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని, యువత ను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యత గా పోరాటం చేయాలని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని అన్నారు. యువతలో అవగాహన పెంచేందుకుగాను స్కూళ్లు, కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించడం అదేవిధంగా గంజాయి



అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవడం అదేవిదంగా మత్తుకు బానిసలుగా మారి సేవించే వారిని పట్టుకొని తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ కి నిర్వహించడం రిహాబ్లిటేషన్ సెంటర్లకు పంపించడం జరుగుతుందని తెలిపారు. నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజల యువత సహకారం కీలకమని, డ్రగ్‌లను నిర్మూలన చర్యలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసులు మరింత కఠిన చర్యలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్ వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి రఘుచందర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని మల్లన్న పేటలో జరగనున్న మల్లికార్జున (దొంగ మల్లన్న) స్వామి జాతర ఏర్పాట్లను డిఎస్పీ రఘు చందర్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 18వ తేదీ వరకు అది,బుధవారాలలో జరగనున్న మల్లికార్జున స్వామి ఉత్సవాల భద్రత ఏర్పాట్లను ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్ల గురించి ట్రాఫిక్ నియంత్రణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. మొక్కలు చెల్లించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. వెంట ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ కమిటీ చైర్మన్ తమ్మల్ల శాంతయ్య, ఈవో విక్రం, ఉత్సవ కమిటీ సభ్యులు ముత్యాల గంగన్న, కుమ్మరి రాజేందర్, లంబ లస్మయ్య, బండారి గంగాధర్, కట్ట రాజేశం, చాకలి మల్లయ్య, మద్దెల జగన్, అల్లే భూమయ్య, సిద్దెంకి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా అడల్ట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో

### అట్ల స్వప్నను అభినందించిన ప్రొఫెసర్ డాక్టర్ భూపతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అట్ల స్వప్న కీలక పరిశోధఅభినందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజని65వ ఆల్ ఇండియా అడల్ట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో అట్ల స్వప్న పరిశోధన పత్రం పుస్తక రూపంలో ప్రచురప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం రోజు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీ దేవి, రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్నను అభినందించారు. జనవరి 9 నుండి 11 తేదీలలో ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, గాంధీ గ్రామ్ రూరల్ ఇన్స్టిట్యూట్ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ), దిండిగల్ సంయుక్తంగా నిర్వహించిన 65వ ఆల్ ఇండియా అడల్ట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో ఇన్ స్టిల్లింగ్ వాల్యూస్ త్రూ లైఫ్ లాంగ్ లర్నింగ్:ఏ పాత్ టూ హొలిస్టిక్ డెవలప్మెంట్ అనే అంశంపై అట్ల స్వప్న సమర్పించిన పరిశోధనా పత్రం ప్రచురితమైంది. ఈ సందర్భంగా ఫోస్టరింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఇన్ హైయెర్ ఎడ్యుకేషన్ ఏ.ఈ. టూ ఏ.ఐ. పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీ దేవి చేతుల మీదుగా రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న అందుకున్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీదేవి మార్గదర్శకత్వంలో స్వప్న చేసిన పరిశోధనకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గోపు శ్రీనివాసరెడ్డి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కబీర్ సతీష్ కుమార్ తదితరులు అభినందించారు.

## కలెక్టరేట్లో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) బి. రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నషా ముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది , విద్యార్థులచే మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ,డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ ,మన వంతుగా కృషి చేయలని అయన తెలిపారు. యువత మాదకద్రవ్యాల అలవాటు కు దూరంగా ఉండాలని డ్రగ్స్ మహమ్మారి జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డిడబ్ల్యువో బోనగిరి నరేష్, డిఎంఎహెచ్వో ప్రమోద్ కుమార్, ఎస్సి,ఎస్టీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారిణి సునీత, జిల్లా అధికారులు, మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తుతో యువత భవిష్యత్తు చిత్తు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




మత్తు పదార్థాలకు అలవాటు పడితే యువత భవిష్యత్తు చిత్తవుతుందని ఎక్సైజ్ శాఖ జగిత్యాల ఎస్ఐలు టి. రాజేందర్, పి. మేఘమాల అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల విద్యార్థులు చదువుల పట్ల ఏకాగ్రతను కోల్పోతారని, శారీరక, మానసిక అనారోగ్యాలకు గురవుతారని వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు సునీత, జగన్, సాయిశిల్ప, రాగలహరి, ఆయేషా, లైబ్రేరియన్ అంబేద్కర్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన మున్నూరు కాపు సంఘా సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాత వార్త:




జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలోఇటీవల జరిగిన మున్నూరు కాపు సంఘాల పాలకవర్గ నియామకాలలో అధ్యక్షులుగా చిత్తారి గంగాధర్ అరిగేలా శ్రీకాంత్. ఉపాధ్యక్షులుగా అరె రాజార్నా అరిగేలా విజయ్. క్యాషియరులు గా ఆరే రాజిరెడ్డి చిత్తారి శంకర్ ,రైటర్లుగా కొలగాని నరేష్ మారిశెట్టి సతీష్. ఎన్నికయ్యారు ఎన్నికైన కమిటీలకు మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందనలు తెలిపి నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సన్మానించారు అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది వారి వెంట జాబితాపూర్ మున్నూరు కాపు సభ్యులు నాయకులు జంగిలి రాజిరెడ్డి మారిశెట్టి లక్ష్మణ్ గాజుల రాజిరెడ్డి ఆరె సాగర్ జోగం రవీందర్ కొక్కు శీను ఆదె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజల సహకరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త



శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలు సహకరించాలని ధర్మపురి ఎస్సై జి. మహేష్ అన్నారు. ధర్మపురి ఎస్ఐగా మంగళవారం ఆయన నూతనంగా బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకాలం ధర్మపురి ఎస్సైగా విధులు నిర్వహించిన ఉదయ్ కుమార్ వెల్గటూర్ మండలానికి బదిలీ కాగా, నిజామాబాద్ జిల్లా భీం గల్ మండలం లో ఎస్ఐగా విధులు నిర్వహించిన మహేష్ ధర్మపురికి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టపరంగా నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

ధర్మపురి ,ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యాశాఖకు చెందిన రాష్ట్ర పరిశీలకులైన మోడల్ స్కూల్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కే సులోచన, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శైలజలు అన్నారు.స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పారిశుద్ధం, కిచెన్ గార్డెన్ లతోపాటు వివిధ పాఠశాలల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలపై పలు సూచనలు ఇచ్చారు. వారి వెంట ఎంఈఓ సీతాలక్ష్మి సెక్టోరియల్ అధికారి మహేష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తా

■ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

■వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి కోటిన్నర రూపాయల పరికరాల అందజేత

**వేములవాడ టౌన్,ప్రభాతవా**

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం తన వంతు కృషి ఉంటుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి నేషనల్ మినరల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) సహాకారంతో సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన కోటిన్నర విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ తోపాటు వైద్యశాఖ అధికారులతో కలిసి ఆ పరికరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగి రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, అధికారులతో కొద్దిసేపు సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో దేశంలోని అన్ని ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందనీ,ఆ నిధులతోనే ఆసుపత్రులు నడుస్తున్నాయని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం ఖరీదైన నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు యత్నిస్తోందని అన్నారు. చాలా ఆసుపత్రుల్లో సూదులు, మందులు, కాటన్ కూడా లేని పరిస్థితి ఉంటే.... కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా వైద్య



సేవలందించేందుకు యత్నిస్తున్నానని అందులో భాగంగా అల్ట్రాసౌండ్, ఈసీజీ మిషన్ వంటి ముఖ్యమైన 16 వైద్య పరికరాలను అందించానని తెలిపారు.వేములవాడ ఆసుపత్రిలో మొత్తం కోటిన్నర వ్యయంతో ఈ పరికరాలను కొనుగోలు చేశామని దీంతోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ఆసుపత్రులకు కూడా ఇదే స్థాయిలో వైద్య పరికరాలు అందిస్తున్నమని తెలిపారు.అందుకోసం నేషనల్ మినరల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్(ఎన్ఎండీసీ) సహాకారంతో ఐదు కోట్ల సీఎస్సార్ నిధులను సేకరించి ఈ వైద్య పరికరాలను కొనుగోలు చేసి ఆయా ఆసుపత్రులకు అందించామని భవిష్యత్తులో ఈ ఆసుపత్రులకు అన్ని రకాల సహాయం అందిస్తానని అన్నారు.డాక్టర్ల రిక్రూట్ మెంట్ కోసం కలెక్టర్ 89 వైద్య పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారని, యువ డాక్టర్లంతా దరఖాస్తు చేసుకుని ఉద్యోగాలు పొందాలని కోరుతున్నానని, ఉద్యోగాల్లో చేరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ పెంచలయ్య, బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు ప్రతాప రామకృష్ణ, ఎర్రం మహేష్, రాపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్

◆ పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు

◆ ప్రహరీ గోడ లేకపోవడంతో సమస్యలు

◆పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాలు

◆ అధికారులు స్పందించాలి... ప్రిన్సిపాల్

**కమలాపూర్, ప్రభాత వార్త:**





కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యా బోధనకు నిలయంగా ఉండాల్సిన పాఠశాల, ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రోజు రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలో మద్యం తాగుతున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే వరకు మద్యం సీసాలు చెల్లాచెదురుగా పడి ఉంటున్నాయి.

**పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు...**

పాఠశాలకు వచ్చే వరకు మద్యం సీసాలు పాఠశాల ఆవరణలో చెల్లా చెదురుగా పడి ఉండడం వలన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేనందువల్ల ఇలాంటి కార్యకలాపాలకు నిలయంగా మారిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

**- ప్రహరీ గోడ లేకపోవడంతో సమస్యలు...**

పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వలన అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. పాములు, తేళ్ల వంటి విషపూరిత జీవులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. టాయిలెట్ వెళ్లడానికి కూడా భయపడు తున్నారు. పాఠశాల చుట్టూ చెట్టు,



చెత్త చెదారం ఉండటం వలన ఈ సమస్యలు ఏర్పడుతున్నాయి. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం పలుమార్లు అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. కానీ ఇంత వరకు ఏ చర్యలు తీసుకోలేదు. కేవలం ఫెన్సింగ్ మాత్రమే ఉండడం వలన, అది కూడా మందుబాబులు తొలగించి పాఠశాల ఆవరణలోకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

**- పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాలు...**

పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాఠశాల స్థలంలో పక్కనే నివాసమున్న నివాసితులు అక్రమంగా పాఠశాల స్థలంలో కట్టడాలు నిర్మిస్తున్నారు. పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇట్టి విషయంపై గతంలో జరిగిన గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలో ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు అధికారులు స్పందించడం లేదని తెలిపారు. కావున ఇప్పటికైనా అధికారులు, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి భూ అక్రమణ, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.

**- అధికారులు స్పందించాలి... ప్రిన్సిపాల్**

పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం మంజూరు చేసి, నిర్మాణం చేపట్టవలసిందిగా అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం గ్రామపంచాయతీ, విద్యాశాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని, పాఠశాల ఆవరణలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలన్నారు. పాఠశాల భద్రతను కట్టుదిట్టం చేయాలని వేడుకుంటున్నారు. గూడూరు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అణిచివేయాలని, పాఠశాల భద్రతను కట్టుదిట్టం చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.



# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి

▶ నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి ▶ కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**





యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్,ఎక్సైజ్,వైద్య ఆరోగ్య,శిశు సంక్షేమ,విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు.అనంతరంకరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిటెక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాకాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం,అధికారులు పాల్గొన్నారు

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



2026 జనవరిలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం ఆయన గోదావరిఖని, అంతర్గం మండలం గోలివాడలో జాతర ఏర్పాట్లను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల రాకపోకలకు అనుకూలంగా రోడ్లు, పార్కింగ్, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని పనుల టెండర్లను త్వరగా పూర్తి చేసి, డిసెంబర్ చివరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్, దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని, జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సింగరేణి సంస్థతో కూడ భాగస్వామ్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపిడిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు..

## సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు గౌరవ భృతి చెల్లించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పర్కాల రవిందర్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బాధ్యతగా విధులు నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపే సర్వే పూర్తి చేసిన ఉద్యోగులకు గౌరవభృతిని వెంటనే చెల్లించాలనీ టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరకాల రవీందర్ డిమాండ్ చేశారు . మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గౌరవభృతిని వెంటనే చెల్లించాలని వినతి పత్రం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సర్వే చేసిన ఉద్యోగుల్లో ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా అతి తక్కువ జీతంతో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, సి ఆర్ పి లు, ఎం ఐ ఎస్ లు, మున్సిపల్ ఉద్యోగులు సైతం ఉన్నారని పేర్కొన్నారు . సంవత్సరం కాలం పూర్తి అయినప్పటికీ చెల్లింపు జరగలేదన్నారు . సర్వే చేసిన ఉద్యోగులకు గౌరవ భృతి చెల్లింపు కొరకు కోశాధికారి కార్యాలయంలో అందజేశామన్నారు . ఈ కుబేర్ కూడా పూర్తి చేయడం జరిగింది అన్నారు . ఈ కుబేర్ లో దాదాపు 54 లక్షల రూపాయలు పెండింగ్ లో ఉన్న ఈ బిల్ ఇప్పటికీ కూడా ఆన్లైన్ లో ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉండి ఉద్యోగులకు చెల్లింపు జరగలేదన్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయేలా చేసి మన జిల్లా లోని విధులు నిర్వహించిన ఉద్యోగులను త్వరగా బిల్ చెల్లింపు చేయుటకు ప్రయత్నం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జంగిటి, జిల్లా కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు మొలిగె శంకరయ్య, గాలిపెల్లి సంతోష్, వద్యారం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట పోలీసు ఆధ్వర్యంలో జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 15 మందికి జరిమానా విధించినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ తెలిపారు. పట్టుబడిన 15 మందిని కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి, జీవన్ లు రెండవ తరగతి న్యాయ మూర్తి జయశ్రీ ముందు సోమవారం ప్రవేశపెట్టగా అందులో 12 మందికి వేయి చొప్పున మరియు ముగ్గురికి 5వేల చొప్పున మొత్తం 27 వేలు రూపాయలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మండలములోని ఆయా గ్రామాల ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం ఆరోగ్యానికి చెడు చేస్తుందని, దాని వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. దురవ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు ఎస్ ఐ సూచించారు.

## ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక

జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సమీక్ష

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:

ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంపునకు పటిష్ట ప్రణాళిక అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ




కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందన్నారు. జిల్లాలో 202526 ఆర్థిక సంవత్సరానికి 4 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యము తెలిపారు. జిల్లాలో ఉన్న 24 పీఏసీఎస్ ల ద్వారా ఒక్కో పీఏసీఎస్ కు 120 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, వ్యవసాయ శాఖ ఏఓ లకు 20 ఎకరాలు, ఏఈవో లకు 10 ఎకరాలు లక్ష్యం సాధించాలని అన్నారు.

## మాదక ద్రవ్య నిరోధక చర్యల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త




: మాదక ద్రవ్య నిరోధక చర్యల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బందిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిబ్బందిచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య వారియర్స్, పట్టణంలో డ్రగ్స్ వారియర్స్ గా పనిచేయాలి అన్నారు . మీ కుటుంబ సభ్యులు డ్రగ్స్ కు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా, పట్టణంలో డ్రగ్స్ కు బానిసైన వారు మీకు కనిపించినప్పుడు వెంటనే పోలీసు శాఖకు , మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ తెలియజేయాలన్నారు . వారిని డ్రగ్స్ డీఅడిక్షన్ సెంటర్కు తరలించి వారిని కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు . ప్రతి సిబ్బంది సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు , సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్ వద్ద ఆక్రమణ కూల్చివేతలు

టెండర్ అయిపోయినా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాన్ షాప్ బేకరీలు

ప్రయాణికుల సౌకర్యం, రక్షణ కోసమే కూల్చివేతలు

ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

నవంబర్ 18, ప్రభాతవార్త,



హన్మకొండ టౌన్ :ఆర్టీసీ నిబంధనలకు విరుద్ధంగా టెండర్ పిరియడ్ అయిపోయినా నడుపుతున్న పాన్ షాప్ బేకరీ లను ఆర్టీసీ అధికారులు పోలీసుల సహాయంతో మంగళవారం తొలగించారు. వివరాల్లోకి వెళితే బి. ఇందిరా, డాటర్ ఆఫ్ సాంబయ్య అనే మహిళ 21 8 2019 నుండి 20 8 2024 వరకు పాన్ షాప్ ను 26 7 2019 నుండి 25 7 2024 వరకు బేకరిని ఐదు సంవత్సరాల అగ్రిమెంట్ కొరకు తీసుకోవడం జరిగింది. అట్టి అగ్రిమెంట్ ఆగస్టు 20 2024న పాన్ షాప్, 25 7 2024న బేకరీ టెండర్ అయిపోవడంతో ఆర్టీసీ అధికారులు ఖాళీ చేయమని కోరగా బి. ఇందిర కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగింది. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో ఆర్టీసీ అధికారులు ఏం చేయలేక కోర్టు ఆర్డర్ గౌరవిస్తూ ఒక సంవత్సరం పాటు తిరిగి కొనసాగువిధంగా ఆర్డర్ ఇచ్చారు. ఆ సమయం కూడా అయిపోవడంతో తిరిగి ఖాళీ చేయమనగా సదరు టెండర్ వ్యక్తి బి. ఇందిరను కోరగా కాళీ చేస్తానంటూ చిన్న చిన్న సామాన్లు ఆ షాప్ లో పెట్టుకుని తాళం వేసుకొని వెళ్లిపోయింది. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన సామాన్లు షాప్ నుంచి తీయకపోవడంతో చేసేదేమీ లేక తప్పనిసరి పరిస్థితిలో ఆర్టీసీ అధికారులు పోలీసు వారి సహాయంతో మంగళవారం అట్టి స్థలంలో కట్టిన గోడలను తొలగించడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ను ప్రభాతవార్త వివరణ అడుగగా ప్రయాణికులు ఆ స్థలం నుంచి బస్టాండ్ లోకి రావడం వల్ల స్థలం ఇరుకైపోయి అనేక ఇబ్బందులు పడుతున్నారని, మహాలక్ష్మి పథకం వల్ల రద్దీ పెరగడంతో అక్కడ రెండు ప్రమాదాలు జరిగాయని ఇద్దరు వ్యక్తులు చనిపోయారని, అంతేకాక డ్రైవర్లు కూడా మూలమనుపు నుండి అటు రావడం వల్ల విజన్ సరిగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఆదాయం కంటే ప్రయాణికుల రక్షణ ముఖ్యమని ఆ ప్రాంతంలో టూ వీలర్స్ పై, మరియు ఆటోలపై సమీపం వరకు వచ్చే ప్రయాణికులకు అసౌకర్యంగా, ప్రమాదకరంగా ఉంటుందని అందుకే ఆర్టీసీ ఆదాయం కంటే ప్రయాణికుల సౌకర్యం, రక్షణ ముఖ్యమని తలచి కూల్చివేత తప్పలేదని అన్నారు. టెండర్ సమయం అయిపోయిన ఖాళీ చేయమని అనేకసార్లు నోటీసులు ఇచ్చి విజ్ఞప్తి చేసిన వినకపోవడంతో పోలీస్ సహకారంతో పాన్ షాప్, బేకరీ స్థలంలో కట్టిన గోడలను తొలగించామని అన్నారు. కేవలం ప్రయాణికుల సౌకర్యం కోసమే బేకరీ, పాన్ షాప్ లలో కట్టిన గోడలను తొలగించి ఆర్టీసీకి నష్టం వచ్చినా లీజు వదులుకున్నామని, ప్రయాణికుల సౌకర్యం, ప్రయాణికుల రక్షణ మా కర్తవమని అన్నారు. ఆర్టీసీ స్థలాన్ని ప్రయాణికుల సౌకర్యం కోసం తొలగించే సమయంలో సదరు టెండర్ వ్యక్తి బి. ఇందిర బంధువైన బుడిగ శ్రీనివాస్ టీవీ 5 కెమెరామెన్ మాపై తీవ్రమైన పదజాలంతో దుర్భాషలాడాలని అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరుతామని అన్నారు.

## డిస్కస్ త్రో లో జాతీయ స్థాయికి ఎంపికైన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి

నవంబర్ 18 కాజీపేట్ మండల్ (ప్రభాతవార్త),

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ సికింద్రాబాద్ జింఖానా



గ్రౌండ్లోనిర్వహించినటువంటి 69 అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 202526 లో హనుమకొండ జిల్లాకు చెందిన కాజీపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈనెల14 నుండి16 నవంబర్ వరకు సికింద్రాబాద్ జింఖానా గ మైదానంలో నిర్వహించినటువంటి 69 వ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో కాజీపేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ కి చెందిన శ్రీరాముల వరుణ్ అథ్లెటిక్స్ డిస్కస్ త్రో లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించాడు. సికింద్రాబాద్ లో జరిగినటువంటి అండర్ 17 డిస్కస్ త్రో పోటీలలో మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. వరుణ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల ప్రధానోపాధ్యాయులు తనుగుల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఇటి డాక్టర్ సోమనరస్సయ్య సముద్రాల పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్‌లో హోమ్ హెల్త్‌కేర్ సేవలను విస్తరించిన మెడికవర్ హాస్పిటల్స్

ప్రభాతవార్త సుబేదారి:

మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ తమ సమగ్ర హోం హెల్త్‌కేర్ సర్వీసులను మరింత ప్రజలకు చేరువ చేయడానికి రూపొందించిన కొత్త సృజనాత్మక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ క్రియేటివ్‌లో కుటుంబం ఆధారంగా రూపొందించిన విజువల్ థీమ్ ఉండి, సౌకర్యం, భద్రత, నమ్మకమైన వైద్య సేవలను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఇంటికి ఆరోగ్య సేవలను అందించాలనే మెడికవర్ లక్ష్యాన్ని ఈ ప్రచారం స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ సేవల్లో శాంపిల్ కలెక్షన్, నర్సింగ్ కేర్, అటెండెంట్/కేర్‌టేకర్ సపోర్ట్, ఫిజియోథెరపీ, డాక్టర్ విజిట్, మెడిసిన్ డెలివరీ, టెలి కన్సల్టేషన్ మరియు పూర్తి హెల్త్ చెకప్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా వయోవృద్ధులు, కదలికలు పరిమితమైన వారు, బిజీగా ఉండే కుటుంబాలు మరియు ఇంట్లోనే భద్రంగా చికిత్స పొందదలచుకునే వారికి ఈ సేవలు ఎంతో సాయం చేస్తాయి. హాస్పిటల్‌ఫ్రీ మెడికల్ సపోర్ట్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, ఒక ఫోన్ కాల్‌తోనే హాస్పిటల్‌క్వాలిటీ సేవలు ఇంటి వద్ద అందించడమే మెడికవర్ హోం హెల్త్‌కేర్ ప్రత్యేకత" అని ఈ క్రియేటివ్ తెలియజేస్తుంది. వరంగల్‌లో పేషెంట్‌సెంట్రిక్ ఆరోగ్య సేవలలో మెడికవర్ ముందంజలో ఉన్నదనే సందేశాన్ని ప్రచారం బలపరుస్తుంది. సమాజానికి మరింత దగ్గరగా ఉండే విధంగా, అనుకూలత, సౌకర్యం, కరుణతో కూడిన ఆరోగ్య సేవలను అందించడంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ తమ కట్టుబాటును ఈ క్యాంపెయిన్ పునరుద్ఘాటిస్తోంది.

## దేశ సంపద కార్పొరేట్ల పాలు

-- ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలు

-- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రజాస్వామ్య విధానాలకు తిలోదకాలిస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు నేటి ప్రభుత్వాలు ధారదత్తం చేస్తున్నాయని సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వందేళ్ల చరిత్ర సందర్భంగా నిర్వహిస్తున్న జాత మంగళవారం హుజురాబాద్ పట్టణంకు చేరింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ప్రజా ఉద్యమాల చరిత్ర కలదని, అనేక మంది త్యాగ ధనులు, పోరాట యోధుల త్యాగాలను రాష్ట్ర వ్యాపితంగా ప్రజలకు తెలియజేస్తూ జాత నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈనెల 15న కొమురం భీమ్ జిల్లా జోడే గాట్ నుండి ప్రారంభమైందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, భారతదేశ విముక్తి కోసం మిలిటెంట్ ఉద్యమాలు నడిపినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో దేశంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత బలపడాలని వామపక్ష, ప్రజాతంత్ర పురోగామి శక్తులు ఏకం కావాలని ఆయన అన్నారు. బిజెపి పార్టీ 2014 ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగడ్బాలు పలికిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేయలేదని, అంతేకాకుండా దేశంలో బిజెపి పార్టీ ప్రజల మధ్య మత విశ్వాసాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకున్నారు అని ఆయన అన్నారు. దేశ సంపదను ఆదాని, అంబానీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్య హక్కులు హరించుకుపోతున్నాయని, ఒకవైపు మావోయిస్టులు చర్చలకు వస్తామని చెప్పిన చంపివేయడం సరికాదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరచడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని, తనకు నచ్చిన విధంగా మెజారిటీ ఉందన్న కారణంగా పరిపాలన చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వాదులంతా బిజెపి విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ జాతాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాస రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళావేనా శంకర్, ఏఐయస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా, ఓయూ నాయకులు రెహమాన్, కన్నం లక్ష్మి, నారాయణ, హుజురాబాద్ మండల కార్యదర్శి ఇల్లందుల రవి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, పొనగంటి కేదారి, బత్తుల బాబు, కొయ్యడ సృజన్ కుమార్, గూడెం లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, గజ్జి ఐలయ్య, రత్నాకర్, గడిపే మల్లేష్, జాగిరి సత్యనారాయణ, నాయకులు రాము, కనుకం సాగర్, కార్మికులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం హుండీ లెక్కింపు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు కార్యనిర్వాహణ అధికారి కే. సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా హుండీ లెక్కింపు తో 1,23,853 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపులో పరిశీలకులు పి. సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, ధర్మకర్తలు మాచర్ల నరేష్, భూసారపు శంకర్, ఎర్ర మధులత, రమేష్, అర్చకులు అవధానుల భాస్కర శర్మ, సిబ్బంది లోకేష్, అశోక్, కొండారెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత ములుగు జిల్లాను నిర్మిద్దాం





తుల.రవి, జిల్లా సంక్షేమ అధికారి, ములుగు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికోడదామని ప్రతిజ్ఞ.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జూనియర్ కళాశాల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహిరంగ అవగాహన, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి తుల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు. చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల కూడా చాలా మంది సిగరెట్, గంజాయి వంటి డ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉందని, ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వారు నుండి దూరం కావడం చాలా కష్టం, సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది. ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉందని, ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే టిజిఏఎన్బి, నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్ర దించాలని అన్నారు. ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురు చూస్తుందని, దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని, డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోవడం కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారు అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న వారిపై, స్నేహితులపై ఓ కన్ను వేసి ఉంచాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా వారికి కౌన్సిలింగ్ చేయాలని, లేనిచో టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రతిఒక్కరికీ సూచించారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారా త్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహ్నిచడం జరుగుతుందని అన్నారు. కావున యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుంది అని అన్నారు. రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్న వారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో అంతా భాగస్వాములం అవుతామని కమ్యూనిటీ ఎడ్యుకేట్ డి. అనూష ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జిల్లా సంక్షే అధికారి తులరవి ములుగు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత తో కలిసి జెండా ఊపి డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ప్రత్యేక ర్యాలీని ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విచ్చేసిన దాదాపు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు, యువత, ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా ఇంచార్జ్ నాగేంద్ర, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికార యంత్రాంగం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** నా మీద కోసం ఉంటే కేసులు పెట్టుకోండని, అంతేకానీ అభివృద్ధిని అడ్డుకోవద్దని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 288 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై కోపంతో ఎన్ని కేసులు పెట్టిన, జైలుకు పంపిన ప్రజల పక్షాన పోరాటం ఆపను అని అన్నారు. మాజీ సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపిందో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా డ్రామా ఆడుతారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆడబిడ్డలకు చెక్కుల పంపిణీ చేయడానికి కూడా ప్రభుత్వం అడ్డ తగులుతుందని, మంత్రి కి చెప్పి చెక్కుల పంపిణీ చేయాలని చెప్పారని, దానిని తీవ్రంగా వ్యతిరేకించి గతంలోనే కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నానని గుర్తు చేశారు. చెక్కులను ఆలస్యం చేసేందుకు చూశారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులను రానివ్వకుండా అజమాయిషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన చివరికి జైల్లో వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాటం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆడబిడ్డలను మోసం చేస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఎన్నికల సమయంలోనే మోసపోతే గోసా పడతారు అని చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు పక్కన పెడితే కేసిఆర్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అసలు కేసిఆర్ అమలు చేసిన చాలా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలుపుదల చేసిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని, ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతారని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రైతు భరోసా డబ్బులు వేసి ఎన్నికలకు వెళ్తారని, ఏవైనా ఎన్నికలు వస్తేనే ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ప్రభుత్వానికి గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టేలా తీర్పు నివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

